వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 7, జులై 2023 16 పేజీలు


## దేశ ప్రధాని పర్యటనకు ఓరుగల్లు సిద్ధం



2లో..





## వివాదాలకు కేరాఫ్ బల్దియా కాశిబుగ్గ
# సర్కిల్ కార్యాలయం

### కాసులు ఉంటేనే కామ్ హోత

### సంవత్సరం గడిచిన ఆధర్ సెంటర్ బదిలీపై అధికారి నిర్లక్ష్యం

### కలెక్టర్ కమీషనర్ ఆదేశాలు బేఖాతరు

**ప్రభాతవార్త– పోచమ్మమైదాన్:** గ్రేటర్ వరంగల్ మహానగరంలోని బల్దియా కాశిబుగ్గ సర్కిల్ కార్యాలయం పూర్తిగా వివాదాలకు కేరాఫ్‌గా మారింది. గతంలో ఉన్నతాధికారులు కనుసన్నల్లో అనేక అవినీతి అక్రమాలకు అడ్డాగా మారిందని అనేక వివాదాలు రావడం ఇదే నేపథ్యంలో పలు సమస్యలపై విసికివేసారని కొంత మంది బాధితులు అవినీతి నిరోధక శాఖ వారిని ఆశ్రయించగా ఇదే కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు అవినీతి తిమింగలాలు నేరుగా ఏసీబీ వలలో చిక్కారు. అయినా ప్రస్తుతం ఉన్న అధికారులలో ఎటువంటి మార్పు రాకపోగా అదే పనిగా ప్రజలను పీడిస్తున్నారని ఏ పనైనా కాసులు ఉంటేనే కామ్ హోత అనే విధంగా గత కొంతకాలంగా అధికారులు వ్యవహరిస్తున్నారని బాధితులు వాపోతున్నారు.


Office of the Collector,
Warangal.

Rc.No.D1/2010/2021 Dated.06.01.2022

From:
Dr.B.Gopi, I.A.S.,
Collector, Warangal District.

To,
The Municipal Commissioner,
GWMC, Warangal.

Sir,

Sub: Aadhar Centres – Warangal District – Allotment of Government location to run the Aadhar Permanent [illegible] Centre – Report Called for –Reg.

Ref: 1. Collector, Hanumakonda Lr.No.D1/66/2021, Dt.24.09.2021.

***

With reference to above, it is to inform you that, one Sri Adepu Venkat, Franchisee, Aadhar PEC has requested to provide Govt.office premises at GWMC, Porhamaidan Ward no.07, Warangal ward office, Warangal or another Govt Office location to shift Aadhar PEC.

In this regard, I request to examine the matter and the furnish report on providing said office premises and also propose one employee as 'verifier' for the PEC in the said office premises.

Early report is solicited.

Yours faithfully
Sd/-B.Hari Singh
Collector, Warangal.

//Attested//

Superintendent

2లో..

## జిల్లాలో ఎరువుల షాపులను
# తనిఖీ చేసిన కలెక్టర్



2లో..

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జిల్లాలో గురువారం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య విస్తృతంగా పర్యటించి ఎరువుల షాపులను తనిఖీ చేశారు. ఈసందర్భంగా దేవరుప్పుల మండల కేంద్రంలో వాసవి టెండర్స్ ఎరువుల షాపును అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి తనిఖీ చేశారు. రానున్న వర్షాకాలంలో రైతులకు సరిపడా విత్తనాలు, యూరియా ఉన్నాయా లేవా అని సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను, ఫర్టిలైజర్స్, వ్యాపారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా షాపులోని ఎరువుల స్టాక్ వివరాలను రిజిష్టర్‌లో తనిఖీ చేశారు.

## వరద ముంపు ప్రాంతాల పరిరక్షణకు
# ముందస్తు చర్యలు చేపట్టాలి

### - జెడ్పి సీఈవో ప్రసూనా రాణి



2లో..

**ఏటూర్‌నాగారం, జూలై 6, ప్రభాతవార్త:** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం గోదావరి వరద ముంపు ప్రాంతాల పరిరక్షణకు ముందస్తు చర్యలు తీసుకోవడం పై వివిధ శాఖల అధికారులతో జెడ్పి సీఈవో ప్రసూనా రాణి సమీక్షా సమావేశం నిర్వహించారు.




1.

### జిల్లాలో ఎరువుల షాపులను

# తనిఖీచేసిన కలెక్టర్



**మొదటి పేజి తరువాయి...**

రికార్డులో ఉన్న ప్రకారం గోడౌన్‌లలో ఉన్నాయా లేవా అని స్వయంగా పరిశీలించి తనిఖీచేశారు. వ్యాపారులు పీఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువులను విక్రయించాలని సూచించారు. జిల్లాలోని వ్యవసాయ శాఖ అధికారులు ప్రతీ రోజు వారి వారి పరిధిలోని ఫర్టిలైజర్‌షాపులను తనిఖీచేసి సరిపడా ఎరువులు ఉన్నాయా అని చూడాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సీజన్‌కు అనుగుణంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం శ్రీ అనంతరామ బాయిల్డ్‌రైస్ మిల్లును తనిఖీ చేసి ఖరీఫ్ 2022-23, రబీ 2022-23కి సంబంధించి దిగుమతి అయిన ధాన్యం వివరాలు పరిశీలించారు. వారికి కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈనెల 10వ తేదీ నుంచి జిల్లాలోని అన్ని రేషన్‌షాపుల ద్వారా ప్రజాపంపిణీ బియ్యం అందచేయబడుతుందని ఆయన తెలిపారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్, జిల్లా పౌరసఫరాల శాఖ అధికారిణి ఎం.రోజారాణి, డీఎం సివిల్ సప్లయ్, దేవరుప్పుల తహసీల్దార్ , డీటీ, పౌరసరఫరాల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### వరద ముంపు ప్రాంతాల పరిరక్షణకు

# ముందస్తు చర్యలు చేపట్టాలి

**మొదటి పేజి తరువాయి...**

**- జెడ్పి సీఈవో ప్రసూనా రాణి**

ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ గతంలో గోదావరి వరదల వల్ల వరద ముంపు ప్రాంతాల ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని, అలాంటి ప్రాంతాలపై అధికారులు దృష్టి సారించి ముందస్తు చర్యలు చేపట్టాలని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక కార్యచరణ రూపొందించుకోవాలని పలు శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఇ రాజమొగిలి, జిల్లా కో- ఆప్షన్ సభ్యురాలు వలియాబి సలీం, ఎంపీడీఓ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ చంద్ర వర్మ, ఏఎస్ఐ మరియు గ్రామ ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు, మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతులకు విపత్తు

### నాటిన విత్తనాలు ఔట్..మళ్లీ నాటడానికి రెడీ !

### ఎకరానికి రూ.9 వేలు అదనపు ఖర్చు

**పరకాల-ప్రభాతవార్త:** నైరుతి రుతుపవనాలు రైతులను మురిపించి నట్టేట ముంచాయి.తొలినాళ్ళలో భూమి తడిసెల కురిసిన కర్షానికి వేసిన విత్తనాలు దుక్కుల్లో మాడిపోయాయి.ఎకరానికి రెండు ప్యాకెట్లు పత్తి విత్తనాలు రూ.1600పెట్టి విత్తారు. ఆ విత్తనాలు నాటడానికి అచ్చులు వేయడానికి రూ.2వేలు, రూడ్ వేటర్‌కు రూ.2వేలు కల్టివేటర్‌కు రూ.2వేలు ఖర్చు పెట్టారు. అలాగే విత్తనాలు విత్తడానికి ఎకరానికి ముగ్గురు చొప్పున రూ.400ల కూలీతో రూ. 1200 ఖర్చు పెట్టి విత్తనాలు విత్తడం గమనార్హం. అయితే ఆ విత్తనాలు ప్రస్తుతం మాడిపోయి మొలకెత్తకపోవడంతో రైతాంగం తిరిగి విత్తనాలు డానికి సమాయత్తమవుతున్నారు. ఫర్టిలైజర్ షాప్‌ల వద్ద రెండు రోజులుగా కరుస్తున్న చిరుజల్లులతో తిరిగి విత్తనాలు విత్తడానికి సన్నద్దమయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని నాగారం గ్రామానికి చెందిన దలపు కిరణ్ ఇంతకు ముందే విత్తనాలు విత్తడానికి రూ.9వేలు ఖర్చు అయిందని, మళీ విత్తనాలు పెట్టడానికి అంతే ఖర్చు చేయాల్సిన దీన స్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని పలు ముందస్తుగా విత్తనాలు విత్తిన రైతులు మొలకెత్తిన మొక్కలకు నీరు అందించినప్పటికి అవి కూడా దక్కకపోవడం గమనార్హం. కొన్ని గ్రామాలలో పోగుంటలు అయ్యాయని రైతులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వారు కూడా తిరిగి విత్తనాలు నాటడానికి సన్నద్దమై విత్తన కొనుగోలు కేంద్రాలకు చేరుకున్నారు.

# దేశ ప్రధాని పర్యటనకు ఓరుగల్లు సిద్ధం





**మొదటి పేజి తరువాయి...**

**- ఉత్సాహంగా ఏర్పాట్లలో బిజెపి శ్రేణులు**

**- ఎలాంటి అసౌకర్యం కలకుండా అధికారులు, ప్రజాప్రతినిధుల ఏర్పాట్లు**

**- ఏర్పాట్లను పరిశీలించిన ఈటల**

ప్రభాతవార్త- హన్మకొండ: దేశ ప్రధాని నరేంద్రమోడి ఓరుగల్లుకు విచ్చేయనున్న సందర్భంగా పకడ్బందీ ఏర్పాట్లలో అధికారులు, ప్రజాప్రతినిధులు తలామునుకలయ్యారు. గురువారం బహిరంగ సభ జరిగే ఆర్ట్స్ అండ్ సైన్ కాలేజి గ్రౌండ్ హనుమకొండలో ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు రావు పద్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ జాతీయ కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈట రాజేందర్ మాట్లాడుతూ ఓరుగల్లు గడ్డమీద ముప్పై సంవత్సరాల తర్వాత దేశ ప్రధాని అడుగు పెట్టబోతున్నారు. వరంగల్ జిల్లా బిజెపిని అక్కున చేరుకొని అండగా నిలిచిన జిల్లా దేశంలో ఇద్దరే ఎంపీలు ఉన్న రోజు హన్మకొండ నుంచి ఎంపి అందించారు. ఆ ప్రేమను, ప్రజల రుణం తీర్చుకోవడానికి, వరంగల్ అభివృద్ధిలో భాగంగా పంచుకోవాలి అని ప్రధాన నరేంద్రమోడి వస్తున్నారన్నారు. ఉత్తర తెలంగాణలో ఆదిలాబాద్, నిజామాబాద్, నిజామాబాద్, కరీంనగర్ వరంగల్లో పార్టీ ఉవ్వెత్తున ఎగిసింది. ప్రజలకు విశ్వాసాన్ని ధైర్యాన్ని కల్పించడానికి నేనున్న అనే భరోసా కల్పించబోతుందన్నారు. ఎన్నో సంవత్సరాల కల వ్యగన్ ఫ్యాక్టరీకి భూమి పూజ చేయబోతున్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి బిజెపి అధికారంలోకి వచ్చే వరకు కేవలం 2450 కిలోమీటర్ల హైవే మాత్రమే ఉండగా.. బిజెపి వచ్చాక అది డబుల్ అయ్యాయి. ప్రధాని మోదీకి ఈ ప్రాంత ప్రజలు ఘన స్వాగతం పలకాలని వినమ్రంగా కోరుతున్నా. సమయానికి రావాలి అని విజ్ఞప్తి చేస్తున్న మోది ఉదయం 9.30 కే వస్దారు. మోదీకి మేము ఉన్నాం అని ఆశీర్వాదం ఈ ప్రాంత ప్రజలు ఇవ్వాలని కోరుతున్నా బిజెపిని ప్రేమించే ప్రజలు ఇక్కడ ఉన్నారు. మా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మీటింగ్ బాధ్యులను ఏర్పాటు చేశారన్నారు.మా పార్టీ యంత్రాంగం ఆ పనిలో నిమగ్నం అయ్యింది. సమయం తక్కువ ఉన్నా కనీవిని ఎరుగని రీతిలో స్వాగతం పలుకుతామన్నారు. మా మీద గుడ్డి ద్వేషంతో... వారి కాళ్ల కింద భూమి కదిలిపోతుందని కుట్రలు చేస్తున్నారు. కొన్ని మీడియా సంస్థలు, పేపర్లు, యూట్యూబ్ చానళ్లు కూడా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రజలారా ఆలోచన చేయడండి బీఆర్ఎస్‌ను ఎదురొడ్డి నిలిచిన పార్టీ బిజెపి. 2019 నుండి బిజెపి విజయపరంపర మొదలయ్యింది. 4 పార్లమెంట్ స్థానాలు గెలిచింది. అదే ప్రజలు బిజెపికి ఇచ్చిన సంకేతం. జీహెచ్ఎంసీ, దుబ్బాక, హుజురాబాద్ గెలిచాం. మునుగోడులో కూడా నైతికయం సాధించాం. కాంగ్రెస్ ఎక్కడ గెలువలేదు. బిజెపి ఎవరితో కలవలేదు. కలగదు. ప్రధాని హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ ఎక్సిక్యూటీవ్ కమిటీ మీటింగ్లోనే నడ్డా, అమిత్‌షాలకు తెలంగాణలో గెలిచేందుకు ప్రణాళిక చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కేసీఆర్ కుటుంబ పాలనను దోపిడిని వదిలపెట్టేది లేదు. తప్పించుకోలేరన్నారు. దేశంలో ఉన్న స్వారద్యపరుల పట్ల మా పార్టీ వైఖరి చాలా స్పష్టంగా ప్రధాని చెప్పారు. 20 లక్షల కోట్ల ప్రజల ధనాన్ని అక్రమంగా దోచుకున్నారు. అలాంటివారికి గెలిస్తే వారి కుటుంబాలు బాగుపడుతాయని. బిజెపి గెలిస్తే ప్రజలకు లాభం కలుగుతుందన్నారు. పార్టీల గ్రాఫన్న టక్కుమని పెరగడానికి సిన్సెక్స్ కాదు. భారతీయ జనతా పార్టీని కాపాడుకునేలా వేలాది మంది నాయకులు లక్షలాది మంది కార్యకర్తలు పనిచేస్తున్నారు. చాపకింద నీరులా మా పని కొనసాగుతుంది. ప్రజాక్షేత్రంలో వెల్లువలా వచ్చి మీకే ఓట్లు వేస్తామని చెప్తున్నారని, కావాలని సృష్టించే వార్తలు తిప్పి కొట్టండి. ప్రజలు అమయాకులు కాదు వారిని మభ్య పెట్టలేరు. మాయ చేయలేరు. అప్రమత్తంగా ఉండండి. నిశితంగా గమనించాలన్నారు. నాలుగు ఏళ్ల అయినా రుణమాఫీ ఎందుకు ఇవ్వలేక పోయారని, రైతులు మీద ఇష్టం లేకనా? డబ్బులు లేకనా? తనది కాకపోతే ఢిల్లీ దాక డేక మున్నట్లు.. ఎన్నికల హామీలు ఇస్తున్నారు. తెలంగాణలో పెన్షన్లు, జీతాలు, ఇవ్వలేనీ పరిస్థితి ఉంది. అయినా ప్రజల కష్టం తెలిసిన పార్టీగా వారికి కావలసినవి చేస్తాం. కేంద్రం అండదండలు ఉంటే అన్ని చేసే శక్తి ఉంటుందన్నారు. కేసిఆర్‌లాగే మేము మాట్లాడలేము. 57 ఏళ్ల పెన్షన్ అందిస్తాం, ఒంటరి మహిళల పెన్షన్ ఇస్తాం, ఒకవేళ పెన్షన్ మీద బ్రతికే కుటుంబం అయితే భార్య భర్తలు ఇద్దరికి పెన్షన్ ఇస్తాం, ప్రస్తుతం భీమా 75 లక్షల మందికి ఉంది. తెలంగాణలో 1.05 లక్షల కుటుంబాలు ఉన్నాయి. తెలంగాణలో పేద కుటుంబాలకు బీమా సౌకర్య కల్పిస్తామన్నారు. కలిసికట్టుగా కొనసాగుతాం, బిజెపిని అధికారంలోకి తీసుకొని వస్తామన్నారు.

### వివాదాలకు కేరాఫ్

# బల్దియా కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయం

**మొదటి పేజి తరువాయి...**

డిసి ఉన్నతాధికారి ఉన్న సమస్యలకు ఏ మాత్రం పరిష్కారం చూపడం గాని బాధితులకు న్యాయం జరగడం లేదని బిన్న వాదనలు వినపడుతున్నాయి. ఈ నేపథ్యంలో గత సంవత్సరం 6-1-2002 అప్పటి వరంగల్ జిల్లా కలెక్టర్ బి.గోపాల్ ఐఎఫ్ఎఫ్ఎస్ అధికారి అభ్యర్థి అభ్యర్థన మేరకు ఆధార్ సెంటర్ పిఈసీ వరంగల్ పోచమ్మమైదాన్ వార్డు నెంబర్ 7 బదిలీ కొరకై ప్రొసీడింగ్ కాపీని అప్పటి మున్సిపల్ కమీషనర్ పి. ప్రావీణ్యకు నివేదికను పంపించడం జరిగింది. ఇప్పటికీ 18 నెలలు గడిచిన అధికారుల నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో ఇక చేసేది ఏమి లేక బాదితుడు డిప్యూటి కమీషనర్‌ను సంప్రదించి తన 10 నెలల గొడును వెళ్లబుచ్చుకున్నాడు. కలెక్టర్ పంపిన నివేదికను డిప్యూటి కమీషనర్ పరిశీలించి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే ఆధార్ సెంటర్ స్థానాన్ని బల్దియా వ్యాపార సముదాయంలలో గాని సర్కిల్ కార్యాలయంలోని జనన మరణ ఆఫీసులో కల్పించమన్న అభ్యర్థనతో కూడిన నివేదికను ఆయన సదరు ఉద్యోగులతో కలిసి దాదాపు 15 మార్లు రిపోర్టును మార్చి అప్పటి ఇన్చార్జి కమీషనర్ ప్రవీణ్యకు పంపివ్వగా కమీషనర్ ఆమోదించినట్లు తెలిపిన ప్రస్తుత డిసి శ్రీనివాసరెడ్డి నుండ ఎటువంటి స్పందన లేకపోవడం మరల ఇప్పటి మున్సిపల్ కమీషనర్ దృష్టికి తీసుకు వెళ్లాలని చెప్పడంతో బాదితుడు ఇన్ని నెలలుగా కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి తన జీవనోపాధిని నిండా కోల్పోతున్నానని ప్రజలకు అందుబాటులో ఉండవలిసిన ఆధార్ సేవా కేంద్రానికి బల్దియా అధికారులు నిర్లక్ష్యంతో ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో బాధితుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. మొదటి నుండి ఈ కార్యాలయానికి పనికి ఓ రేటుగా పేరు గడించిన విషయం అందిరికీ తెలిసిందే. అధికారులు మారిన రోజుకో వివాదంతో సిబ్బంది తీరు మారడం లేదని ప్రజలు బహిరంగగా చెప్పుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రస్తుత బల్దియా కమీషనర్ స్పందించి తనకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

# విచ్చలవిడిగా ప్రైవేట్ ఫైనాన్స్‌లు !

### ఆన్ లైసెన్స్ నెలవారి చిట్టిల్లో మహిళలు

**పరకాల-ప్రభాతవార్త:** పరకాలలో ఆన్ లైసెన్సుడ్ ఫైనాన్స్ దందా యదేచ్చగా కొనసాగుతోంది.ప్రైవేట్ ఫైనాన్స్ రంగంలో మహిళలు ప్రదానంగా దందా నడిపిస్తున్నారు.నెలవారి చిట్లితో అన్ని వర్గాల వారిని సభ్యులుగా చేర్పించుకుంటున్నారు.ఈ నెల వారి చిట్టిల్లో రూ.25 వేల నుంచి రూ.5 లక్షల వరకు జమ చేసుకోవచ్చు.అవసరం ఉన్న వారు వేలం పాడి మధ్యలోనే తమ చిట్టి డబ్బులను తీసుకోవచ్చు.అయితే తీసుకున్న సొమ్మును వడ్డీ కలుపుకొని నెలవారి కిస్తు చెల్లించుకుంటూ పోవాలి.ఇది నిర్ధేశిత గడువు వరకు మాత్రమే పూర్తిగా చెల్లించాల్సి ఉంటుంది.చాలామంది ప్రైవేట్ ఫైనాన్సర్లు కొందరితో సన్నిహితంగా మెదులుతూ వారిని కూడా వమ వద్ద నెవారి చిట్టిల్లో సభ్యులుగా చేర్చుకోవడం గమనార్హం.గడువు ముగిసినప్పటికీ వారికి సకాలంలో సొమ్మును చెల్లించకుండా రేపు మాపు అంటూ గడువు పుడుతూ పబ్బం గడుపుతున్నట్లు సమాచారం.అలాంటి ప్రైవేట్ ఫైనాన్సర్ ఉదంతం ఒకటి చర్చనీయంశంగా మారింది.అలాగే ఒక మహిళ ప్రైవేట్ ఫైనాన్స్ కూడా ద్వితీయ శ్రేణి రాజకీయ పార్టీల నాయకులతో సత్సంబంధాలు నేరుపుతూ,కొన్ని సందర్భాల్లో విందులు ఇవ్వడం వారిని మచ్చిక చేసుకుని తమ వద్ద నెలవారి చిట్టిల్లో చేర్పించుకోవడం జరుగుతోందని పలువురు చెబుతున్నారు.మధ్యలో చిట్టిని వేలం పద్దతిలో తీసుకోని కిస్తుల వారిగా నెల వారిగా చెల్లించని పక్షంలో వారిని ఇష్టరీతిగా పరువు తీయడం ఆ మహిళా ఫైనాన్సర్ ప్రవృత్తి.ఈ ఆన్ లైసెన్సడ్ దందాలో అనేకమంది చేరి ఇబ్బందులకు గురి అవుతున్నట్లు తెలిసింది.ఇదిలా ఉండగా కొందరు నెలవారి చిట్టిల దందా సైడ్ బిజినెస్ కొనసాగిస్తున్నారు.వీరిలోనూ కొందరు సకాలంలో సొమ్ము అందించే వారు లేకపోలేదు.మరికొందరు తిప్పుకుంటున్నారని బాధితులు అంటున్నారు.ఎంతైనా తమకు తెలిసిన వారే కదా డబ్బులు ఎక్కడికి పోతాయనే ధీమతో వారి వద్ద నెలవారి సభ్యులుగా చేరడం గమనర్హం.ఇలాంటి నిఘా ఆన్ లైసెన్సుడ్ దందా నిరాటకంగా నిర్వహిస్తున్నా వారిపై ఎలాంటి నిఘా లేకపోవడం ఆలోచించ దగ్గ విషయం.

# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

ఖానాపురం, జూలై 6, ప్రభాతవార్త

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటనల మండలంలోని బుదరావుపేట గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు, ఎస్ఐ పిట్టల తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం ఇదే గ్రామానికి చెందిన షేక్ లతీఫ్(60) రెండు నెలల క్రితం యాక్సిడెంట్ అయిందని అప్పటి నుండి ఆరోగ్య సమస్యలతో పాటు ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతూ మనస్థాపం చెంది ఈ నెల 5వ తేదిన పురుగుల మందు తాగి రహదారి పక్కన పడి ఉంటంతో గమనించిన ఆయన కుమారుడు షేక్ నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



## యత్నారంలో దుక్కిటెద్దు మృతి



మహముత్తారం, జూలై 6, ప్రభాతవార్త

మండలంలోని యత్నారం గ్రామంలో అనపర్తి చంద్రయ్యకు చెందిన దుక్కిటెద్దు గురువారం మృతి చెందింది. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు..గ్రామంలో ప్రభుత్వం అమరుస్తున్న టి ఫైబర్‌లో భాగంగా పనులను మధ్యలోనే నిలివ వేయడం మూలంగా ఆవైర్‌లకు మేకలు, ఆవులు చనిపోతున్నట్లు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈక్రమంలోనే గురువారం అనపర్తి చంద్రయ్యకు చెందిన దుక్కిటెద్దు మృతి చెందినట్లు తెలిపారు. దీని విలువ సుమారు రూ.50వేల వరకు ఉంటుందని భాధితుడు చంద్రయ్య బోరున విలపిస్తు తెలిపాడు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చనిపోయిన బాధిత పశువుల కుటుంబాలకు న్యాయం చేకూర్చి ఆదుకోవాలని యత్నారం సర్పంచ్ బీడెం సుగుణ అధికారులను కోరారు.

## అదుపు తప్పిన హెడ్ కానిస్టేబుల్ ద్విచక్ర వాహనం..

**-మద్యం మత్తునే ప్రమాదానికి కారణమా..?**

మల్హర్‌రావు, జూలై 6, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్లలో విధి నిర్వాహణలో ఉన్న కొయ్యూర్ ఠాణాకు చెందిన ఓ హెడ్ కానిస్టేబుల్ ద్విచక్ర వాహనం అదుపు తప్పి పెట్రోల్ బంకు ఆవరణలో బోల్తా కొట్టి తీవ్ర గాయాలైనట్లు తెలిసింది. ప్రభుత్వం ఫ్రెండ్లీ పోలీసు అనే అంశంపై ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. ఐతే ఈనేపథ్యంలో విధి నిర్వాహణలో సదరు హెడ్ కానిస్టేబుల్ అధికంగా మద్యం సేవించి వాహనం నడపడం వల్లే ఈప్రమాదం చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని ప్రజలకు సూచనలు చేస్తున్న పోలీసు శాఖ నుంచి సదరు హెడ్ కానిస్టేబుల్ మద్యం సేవించి వాహనం నడపడంపై పోలీస్ శాఖకే కలంకం తేవడం గమనార్హం. సదరు కానిస్టేబుల్ ఇటీవల ఓ దళిత మహిళపై మద్యం మత్తులో అసభ్యకరంగా ప్రవర్తించినట్లుగా సొంత శాఖ అధికారులే గుసగుసలాడడం గమనార్హం.

## కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

ఖానాపురం, జూలై 6, ప్రభాతవార్త

నర్సంపేట నియోజకవర్గానికి మెడికల్ కళాశాల మంజూరి చేసినందుకు కేసిఆర్, ఆరోగ్య శాఖమంత్రి తన్నీరు హరీష్‌రావు ఉత్తర్వులకు కృషి చేసిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలకు బిఆర్ఎస్ మండల నాయకులు ఆధ్వర్యంలో గురువారం ఇరువురి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య, నర్సంపేట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, రైతుబంధు మండల కన్వీనర్ కుంచారపు వెంకటరెడ్డి, సొసైటి వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, ఉపసర్పంచ్ మేడిద కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్, సర్పంచ్‌లు బాలకిషన్, ఐలయ్య, సోషల్ మీడియా మండల కన్వీనర్ రమేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల మైలురాయి

నర్సంపేట, జూలై 6, ప్రభాతవార్త

నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ మంజూరు చేయించిన సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి నర్సంపేట సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సిటిజన్ ఫోరం కన్వీనర్ డాక్టర్ పెండెం భాస్కర్ మాట్లాడుతూ నర్సంపేట ప్రాంతంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల నెలకొల్పడం ఒక మైలురాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు.

## విభజన హామీలు అమలు చేయని నరేంద్ర మోడీ జిల్లా ప్రజలకు సమాధానం చెప్పాలి



నర్సంపేట, జూలై 6, ప్రభాతవార్త

విభజన హామీలు అమలు చేయని నరేంద్ర మోడీ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు సమాధానం చెప్పాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు.గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ నర్సంపేట మండల సమితి కార్యాలయంలో జరిగిన సమావేశంలో పంజాల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాడే ముందు ఇచ్చినహామీలు బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏకశిలా పార్కు వద్ద జరుగు మహా ధర్నాను ఏకశిలా పార్క్ కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ,ములుగు గిరిజన యూనివర్శిటీ ఇచ్చిన హామీ 9 సంవత్సరాలు గడుస్తూ ఉన్నా ఇప్పటివరకు కనీసం బడ్జెట్లో కేటాయింపు లేనటువంటి పరిస్థితి ఏకశిలా పార్క్ వద్ద జరుగు మహా ధర్నానుతుల్లో నరేంద్ర మోడీ మేమేదో ఉద్దరిస్తున్నాం అని చెప్పి వరంగల్ రావడం శంకుస్థాపన పేరు తోటి ప్రజలను మభ్యపెట్టి ఎందుకు ప్రయత్నం చేస్తున్న బిజెపి నాయకుల ప్రయత్నాలను ప్రదం ధరలు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు పడతా ఉంటే పట్టించుకోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ధరల నియంత్రించలేని మోదీ విధానాలను అమలుకై ధర్నాను విజయవంతం చేయాలని అన్నారు.

## షష్ఠిపూర్తి మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, జూలై 6, ప్రభాతవార్త

నర్సంపేట వాస్తవ్యులు మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్రీమతి శ్రీ దొమ్మటి సరోజన-సత్యం గౌడ్ దంపతుల షష్ఠిపూర్తి మహోత్సవ వేడుకలను సత్యం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించగా ముఖ్య అతిథిలుగా విచ్చేసిన రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేత నర్సంపేట మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతి, నర్సంపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, మాజీ వార్డు మెంబర్ ములకల సాంబయ్య, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్, తుమ్మలపెల్లి సందీప్, లాక్కార్స్ రమేష్, మురళీ, ములకల మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

దుగ్గొండి, జూలై 6, ప్రభాతవార్త

తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నర్సంపేటకు మెడికల్ కాలేజి మంజూరి చేసిన సందర్భంగా బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో గిర్నిబావిలో కేసిఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలకు గురువారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థుల కోసం నర్సంపేటకు వైద్య కళాశాలను మంజూరి చేయడం ఎంతో సంతోషమన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా కేసిఆర్ అనేక పథకాలను ప్రవేశపెట్టి అండగా నిలుస్తున్నారన్నారు. బుచ్చిరెడ్డి, ధర్మారెడ్డి, వంగేటి అశోక్‌కుమార్, పండికుమారస్వామి, దొనపాటి జనార్దన్‌రెడ్డి, నూతనకంటి శ్రీనివాస్, బండి జగన్నాథం, కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, మోర్తాల రాజు, మేర్గు రాంబాబు, ఈట్టబోయిన స్వామి, బీరం ప్రభాకర్‌రెడ్డి ముదురకోల కృష్ణ, మేర్గు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణి

చెన్నారావుపేట, జూలై 6, ప్రభాతవార్త

మండలంలోని లింగాపురం గ్రామంలో గురువారం పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణి చేశారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గ్రామ సర్పంచ్ తప్పెట రమేష్ ఆధ్వర్యంలో యూనిఫామ్స్, నోట్ పుస్తకాలను అందించారు. ఇందుకు తల్లిదండ్రులు సహకరించి పాఠశాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. నోడల్ ఆఫీసర్, ప్రధానోపాధ్యాయులు మోహన్‌రావు, విద్యాకమిటి చైర్మన్ తాళ్లపెల్లి స్వామి, ఉపాధ్యాయులు సురేష్, రత్నాకర్‌రెడ్డి, పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## భర్తను చంపిన భార్య ప్రియుడు అరెస్ట్

గార్ల, జూలై6 ప్రభాతవార్త:

అక్రమసంబందానికి భర్త అడ్డుగా ఉన్నాడని ప్రియుడు సలహామేరకు భర్తను చంపిన భార్య, ప్రియుడు, లను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై బాణోత్ వెంకన్న తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామానికి చెంది ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తు జీవనం కొనసాగిస్తున్న డ్రైవర్‌గా పనికివెళ్ళిన తన కుమారుడు గుగులోత్ అరుణ్‌కుమార్‌కు నీళ్ళబాటిల్‌లో ఉన్న నీటిని తాగి అస్వస్థకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతి చెందాడని, కొడలు అఖిల నీటిలో విషప్రయోగం చేసిందని అనుమానం ఉందని అరుణ్‌కుమార్ తల్లి గుగులోత్ పుట్నా స్థానికపోలీస్‌స్టేషన్ అందించిన పిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కింద కేసునమోదు చేయడం జరిగిందన్నారు. దర్యాప్తులో భాగంగా అఖిలను విచారించగా చేసిన నేరాన్ని స్టేషన్‌లో ఒప్పుకున్నట్లు గార్ల బయ్యారం సిఐ బాలాజీ పూర్తిస్థాయిలో విచారణ చేపట్టగా పలు విషయాలు బయట బయటపడ్డాయి. అదే గ్రామానికి చెందిన 27యేండ్ల వయస్సున్న యువకుడు నూనావత్ వంశీతో గత5సంవత్సరాలుగా అఖిల అక్రమ సంబంధం పెట్టుకుందని అక్రమంలో భర్త అడ్డుగా ఉన్నాడని, భర్తను చంపి పెళ్ళి చేసుకొని జీవనం కొనసాగిద్దామని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ప్లాన్ ప్రకారం గతనెల క్రితమే ప్రియుడు వంశీ కూల్‌డ్రింకులో పురుగుల మందు కలిపి అఖిలకు ఇచ్చాడని, గతనెల11న భర్త అరుణ్‌కు తాగేబీరుసీసాలో పురుగుల మందు కలిపినట్లు బీరుతాగిన భర్త అరుణ్ అస్వస్థకు గురికాగ మెరుగైన వైద్యంకోసం హైదరాబాద్ గాంధిఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతు గతనెల28న మృతిచెందాడు. అక్రమసంబందానికి అడ్డుగా ఉన్న భర్తను తొలగించుకోవాలనే ఈఘాతకానికి పాల్పడినట్లు భార్య అఖిల, ప్రియుడు వంశీ ఇరువురు అంగీకరించినట్లు ఇరువురిని అదుపులోకి తీసుకొని కేసునమోదు చేసి మహబూబాబాద్ కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ద్విచక్రవాహనాలు ఢీకొన్న ప్రమాదంలో కరెంట్ హెల్పర్ మృతి



గార్ల, జూలై6 ప్రభాతవార్త:

ఎదురురెదురుగా వస్తున్న ద్విచక్రవాహనాలు ఢీకొని ప్రమాదవశాత్తు ఒవ్యక్తి మృతి చెందిన విషాదసంఘటన గురువారం మండలంలో జరిగింది. ఎస్సై బాణోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి ముల్కనూరు గ్రామానికి చెందిన నూతలపాటి శ్రీనివాసరావు(47) కరెంట్ హెల్పర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. మద్దివంచ గ్రామంలో విధులు ముగించుకొని గార్లకు వచ్చి ద్విచక్రవాహనంపై తనభార్యను తీసుకొని భోజనం చేయడానికి ముల్కనూరువైపుకు వెళ్తున్న క్రమంలో అంజనాపురం గ్రామం క్రాస్‌రోడ్ సమీపంలో సత్యనారాయణపురం నుండి ద్విచక్రవాహనంపై గార్లకు వస్తున్న బి.అరవిందుకుమార్ ఎదురెదురుగా వాహనాలు ఢీకొనడంతో శ్రీనివాస్ అక్కడికక్కడే మృతిచెందాడని తెలిపారు. సమాచారాన్ని తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకొని మృతుడి భార్య ఉమా పిర్యాదు మేరకు కేసునమోదు చేసి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం జిల్లా ఆసుత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నేటి మంత్రి, జడ్పీ ఛైర్‌పర్సన్ పర్యటనను విజయవంతం చేయాలి

కాటారం, జూలై 6, ప్రభాతవార్త

కాటారం మండలంలోని మద్దులపల్లిలో గల ఎల్‌జి గార్డెన్‌లో 5మండలాల పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర గిరిజన, మహిళ సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, జడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్‌లు ముఖ్య అతిధులుగా హాజరౌతారని బిఆర్ఎస్ కాటారం మండల అధ్యక్షులు తోట జనార్దన్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున మండలంలోని బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఇసుక క్వారీలో ఉపాధి చూపండి

**-తాసీల్దార్‌కు వినతిని**

**సమర్పించిన గ్రామస్థులు**

మల్హర్‌రావు, జూలై 6, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్లలో నిర్వహిస్తున్న ఇసుక క్వారీల్లో గ్రామస్థులకు ఉపాధి కల్పించాలని గ్రామ సర్పంచ్ సుంకరి సత్యనారాయణతో పాటు గ్రామస్థులు గురువారం ఆందోళన వ్యక్తం చేసి, తాసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిని అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్పంచ్, గ్రామస్థులు మాట్లాడారు. తాడిచర్ల మానేరు శివారులో నిర్వహిస్తున్న ఇసుక క్వారీల్లో నిరుపేద కూలీలకు, హమాలీ కార్మికులకు, రైతు కూలీలకు ఉపాధి కల్పించకుండా పక్క పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామస్థులకు ఉపాధి కల్పించడం దుర్మార్గపు చర్య అని అన్నారు. తాడిచర్ల



పరిధిలోని ప్రకృతి సంపదైన ఇసుకను తోడేస్తూ గుత్తేదారు కోట్ల ప్రజాసొమ్మును దోచుకుంటు న్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూములు ఓసీపీలో కోల్పోయి ఎలాంటి పనులు లేక పస్తులుండే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. మానేరులో అడ్డు అదుపు లేకుండా ఇసుకను తోడేయ్యడంతో భవిష్యత్‌లో ప్రజలకు తాగు, సాగునీటికి ఇబ్బందులు తలెత్తే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఇప్పటికైనా క్వారీ యజమానులు తాడిచర్ల గ్రామస్థులకు ఉపాధి కల్పించకుంటే ఇసుక క్వారీ తవ్వకాలను, రవాణాను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు బండి స్వామి, ఆకుల సదానందం, పైడాకుల సమ్మయ్య, మీనుగు నాగేష్, వెంకన్న, రాజయ్య, శేఖర్, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ స్నేహాలత**

ఖమ్మం, జూలై 6, ప్రభాతవార్త ః

మన ఊరు మన బడి కార్యక్రమంలో చేపట్టిన పాఠశాలల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి అన్నారు. గురువారం ఐడిఓసీలోని సమావేశ మందిరంలో అధికారులతో మన ఊరు మన బడి ప్రత్యేక అభివృద్ధి నిధులు, బీసీలకు ఆర్థిక సహాయంలపై సమీక్షించారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో మండలం వారిగా చేపట్టిన పనులు, పూర్తి అయ్యి పున: ప్రారంభం అయిన పాఠశాలలు, ఇంకనూ పూర్తి కాని పనుల పూర్తికి చాలా సమయం తీసుకున్నట్లు రోజు వారి పర్యవేక్షణ చేసి పనులు పూర్తికి చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల కేంద్రంలో మంచి వాల్ పెయింటింగ్‌కి అనువుగా ఉన్న పాఠశాలలు గుర్తించి, ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. వాల్ పెయింటింగ్ పనులను స్థానిక సంస్థల ద్వారా చేపట్టాలన్నారు. ప్రత్యేక అభివృద్ధి నిధుల విషయమై ప్రతి గ్రామ పంచాయితీకి రూ. 10లక్షల పనులకు సంబంధించి చర్యలు చేపట్టాలన్నారు. పనుల ప్రారంభానికి సమస్యలు ఉంటే, సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించాలన్నారు. బీసీలకు రూ లక్ష ఆర్థిక సహాయానికి సంబంధించి వచ్చిన దరఖాస్తుల పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అర్హుల జాబితా సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో అప్పారావు, డీఆర్డీఓ విద్యాచందన, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి జ్యోతి, డివిజనల్ పంచాయితీ అధికారులు, ఎంపీడీవోలు, మండల విద్యాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి



మహాముత్తారం, జూలై 6, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ పిలుపు మేరకు మండలకేంద్రంలో గురువారం పంచాయతీ కార్మికులు సమ్మెను చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా సమ్మెను ఉద్దేశించి మండల అధ్యక్షుడు ఫసీయుద్దీన్ మాట్లాడారు. పంచాయతీ కార్మికులపై జరుగుతున్న అన్యాయలపై మాట్లాడారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబర్, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శిగా నియమించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 51వ జీఓను రద్దు చేసి 60జీఓను అమలు చేసి ప్రభుత్వ బడ్జెట్ ద్వారానే వేతనాలు చెల్లించాలని సమ్మెను ఉద్దేశించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు కాంతల శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి బూక్య రతన్ సింగ్, కోశాధికారి పుల్యాల రాజు, కారోబర్లు, బిల్ కలెక్టర్లు, డ్రైవర్లు, ఎలక్ట్రీషియన్‌లు, కార్మికులు సమ్మెలో పాల్గొన్నట్లు వెల్లడించారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నాయినికి ఘన సన్మానం

కాటారం, జూలై 6, ప్రభాతవార్త

కాటారం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కాటారం ఇంచార్జ్ సర్పంచ్ నాయిని శ్రీనివాస్‌ని కాటారం మండల ఆర్యవైశ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి గురువారం శుభాకాంక్షలు తెలియజేశారు. మునుముందు మరెన్నో పదవులు చేపట్టి, అభివృద్ధి చేయాలని ఆర్యవైశ్యులు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పవిత్రం శ్రీనివాస్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్



కలికోట శ్రీనివాస్, మండల ఆర్యవైశ్య సంఘం కోశాధికారి కంటాల రవీందర్, వాసవి క్లబ్ రీజినల్ ఛైర్మన్ మద్ది నవీన్ కుమార్, అల్లాడి చంద్రమౌళి, జయశంకర్ ఉపాధ్యక్షులు మద్ది సూర్యనారాయణ, దారం నంద కిషోర్, అవోపా జిల్లా అధ్యక్షులు దారం వెంకటేశ్వర్లు, అల్లాడి శ్రీనివాస్, వల్లపాటి ప్రకాష్, మద్ది శ్రీమన్నారాయణ, అయించ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

పర్వతగిరి, జూలై 6, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ అండ్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య అన్నారు పర్వతగిరి మండల కేంద్రంలో గురువారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట సమ్మెను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ జులై 6 నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెను చేపడుతామని చెప్పిన ప్రకారం సమ్మెను ప్రారంభించామన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది అందర్ని పర్మినెంట్ చేయాలని జీవో నెంబర్ 60 ప్రకారం పంచాయతీ ఉద్యోగ కార్మికులకు వేతనం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దొమ్మాటి వెంకటే శ్వర్లు, మండల



అధ్యక్షులు నకిరేకంటి రామచంద్రు, గజ్జల మౌనిక, బగుల జితేందర్, భూక్య సత్యం, ప్రభాకర్, రజిని బాలు, వెంకన్న పాల్గొన్నారు.






# మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ

మల్హర్‌రావు, జూలై 6, ప్రభాతవార్త

మండలంలోని ఎడ్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శభాష్ నగర్ గ్రామానికి చెందిన పిల్లమారి మల్లేష్ ఇటీవల మృతి చెందగా బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్, జయశంకర్ భూపాలపల్లి జడ్పీ ఛైర్పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్‌ల ఆదేశాల మేరకు బాధిత కుటుంబాన్ని గురువారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు గోనె శ్రీనివాస రావు, మండల నాయకులు వాల యాదగిరి రావు, బత్తుల తిరుపతి, ఎడ్లపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు పంతకాని వెంకటరాజు, ఉపసర్పంచ్ తోట రాజేశ్వరరావు, నాయకులు పిల్లమారి నరేష్, మెరుగు రాజేందర్, బాలాజీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి

మల్హర్‌రావు, జూలై 6, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల జాక్ పిలుపు మేరకు గురువారం మండలకేంద్రమైన తాడిచర్లలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్మికులు, కారోబర్, బిల్ కలెక్టర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది నిరవధిక సమ్మె కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని జీఓ నంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన సిబ్బంది కుటుంబాలకు ప్రభుత్వం రూ.10లక్షల సాయం తదితర డిమాండ్లతో కూడిన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర జేఏఈ నాయకులు తాళ్లపల్లి శ్రీధర్, చెన్నూరి రమేష్, కుడుదుల వెంకటేష్, తొలుకునూరి అశోక్, కణుకుల శ్రీకాంత్, అజ్మత్ అలీ, కుమార్, తిరుపతి, భావన, లక్ష్మీ, సామి, వీరస్వామి, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కాటారంలో నేడు పోడు పట్టాల పంపిణీ

కాటారం, జూలై 6, ప్రభాతవార్త

మంథని నియోజకవర్గ పరిధిలోని కాటారం సబ్ డివిజన్ పరిధిలో గల కాటారం, మహదేవపూర్, పలిమెల, మహముత్తారం, మల్హర్‌రావు మండలాలకు చెందిన పోడు భూముల లబ్దిదారులకు నేడు పోడు భూముల పట్టా పాస్ పుస్తకాలను అందజేయడం జరుగుతుందని కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. కాటారం మండలంలోని మద్దులపల్లిలో గల ఎల్‌జి గార్డెన్‌లో ఉదయం 9గంలకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పోడు పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జడ్పీ ఛైర్పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్, ఎంపిపిలు, ఎంపిటీసీలు, సర్పంచ్‌లు, జిల్లా, మండల అధికారులు, పోడు భూముల పట్టాదారులు తదితరులు పాల్గొనున్నట్లు తెలిపారు.




# రాష్ట్ర విభజన చట్టంలోని హామీలపై ప్రధాని స్పష్టత ఇవ్వాలి



ప్రభాతవార్త- హన్మకొండ:

రాష్ట్ర విభజన చట్టంలో హామీలపై వరంగల్‌కు వచ్చే ప్రధాని మోదీ స్పష్టత ఇవ్వాలని కాజిపేట కోచ్ ఫ్యాక్టరీతో పాటు డివిజన్‌గా మార్చే విషయంపై మోది ప్రకటన చేయాలని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కలిసివచ్చే రాజకీయ పార్టీలతో కలిసి ఉద్యమ కార్యచరణ చేపడుతాం. తెలంగాణలో మోడీ ఈడీ వ్యవహారం సాగుతోందని, ఎన్నికల నేపథ్యంలో మోదీ వరంగల్‌కు వస్తున్నారు. నవంబర్‌లో ఎన్నికల్లోగా చిత్తశుద్ది ఉంటే విభజన హామీలను అమలు చేయాలన్నారు. ఎంపీ దయాకర్‌రావు మాట్లాడుతూ తొమ్మిదేళ్లుగా ప్రభుత్వం తెలంగాణకు చేసిందేమి లేదన్నారు. బిజెపి ప్రభుత్వానికి విజన్ లేదు. బిజెపి ఆగమయ్యే పరిస్థితుల్లో మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ తెచ్చామన్నారు. ఇది నిర్మాణం ప్రారంభం అయ్యే వరకు వాళ్ల టర్మ్ అయిపోయిందన్నారు.



## ఘనంగా బాబు జగ్జీవన్‌రావు వర్ధంతి

రాయపర్తి, జులై 6, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మహనీయుల విగ్రహాల వద్ద అంబేద్కర్ బాబు, జగ్జీవన్‌రామ్, విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో భారతదేశ తొలిమాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రావు 37వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ జడ్పిటీసి, రంగు కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు, బిల్లా సుధీర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మునావత్ నరసింహ నాయక్, రైతుబంధువు మండలాధ్యక్షులు ఆకుల సురేంద్రరావు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గారే నర్సయ్య, దళిత రత్న అవార్డు గ్రహిత అయిత యాకయ్య, ఐత మల్లేష్, మైలారం గ్రామ సర్పంచ్ లేతాకుల సుమతియాదవరెడ్డి, మాదిగ జేఏసీ మండల అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, వీఆర్ఏ సంఘం అధ్యక్షులు చిలుముల వెంకన్న, అంబేద్కర్ వాదులు అయిత కుమార్, కందికట్ల యాకన్న, అంబేద్కర్ సంఘ అద్యక్షులు అయిత సంపత్, ప్రధాన కార్యదర్శి ఐత మల్లేష్, అంబేద్కర్ వాదులు, జెరిపోతుల కృష్ణ, ఆర్.కుమార్, దొంతర బోయిన అనిల్, చందు, అనిత్ తదితరులు పాల్గొన్నారు.

# కాజిపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని రైల్వే జీఎంకు వినతి



**- ఎమ్మెల్యే ఆరూరి రమేష్**

ప్రభాతవార్త- హన్మకొండ:

తెలంగాణ రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రకటన చేయకుండా ప్రధాని మోడి పర్యటనను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విభజన చట్టంలో ఇచ్చిన హామిని కేంద్ర ప్రభుత్వం కక్ష్యాపూరితంగా విస్మరిస్తుందని విమర్శించారు. కాజిపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కాకుండా కేవలం వ్యాగన్ల మరమ్మత్తులు చేసే సెంటర్‌ను మాత్రమే ప్రారంభించేందుకు ప్రధానమంత్రి హోదాలో నరేంద్రమోడి కాజిపేటకు వస్తుండటంపై ప్రజలు వ్యతిరేకస్తున్నారు. వ్యాగన్ ఫ్యాక్టరీ కోసం భూములు కోల్పోయిన స్థానిక రైతులకు ఉద్యోగాలు అధిక ప్రాధ్యాతన ఇవ్వాలని కోరారు. అలాగే కాజిపేటలో రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని జీఎంను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావు, ఫ్యాక్స్ చైర్మన్ వనంరెడ్డి, మండల రైతుబంధు కో ఆర్డినేటర్ సంపత్‌రెడ్డి, నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలి



రాయపర్తి, జులై 6, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తక్షణమే మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు ప్రభుత్వాన్ని మాలోతు సురేష్‌బాబు, ఏఐఎఫ్డిఎస్ విద్యార్థి సంఘ నాయకులు అరుణ్‌నాయక్‌లు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశ్రాల ముందు విద్యార్థి సంఘం నాయకులు ఖాళీ ప్లేట్లతో విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏదైతే కడియం శ్రీహరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తానని చెప్పి నేటికి ఏడేండ్లు గడుస్తున్నా ఇప్పటికీ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయకుండా నిర్వీర్యం చేస్తున్నారని వారు గుర్తు చేశారు. దాదాపు పది కిలో మీటర్ల సుదూర ప్రాంతాల నుండి జూనియర్ కళాశాలలో చదువుకోవడానికి విద్యార్థులు నానా తిప్పలు పడి కళాశాలకు వస్తే తీర మధ్యాహ్నం చూస్తే ఎండిన కడుపుల డొక్కలను చూస్తూ ఆవేదన గురి అవుతున్నారని వారు తెలిపారు. ఉదయం పూట తిని తినకుండా ఆకలితో అనేక మంది విద్యార్థులు కళాశాలకు వస్తే వారికి ఆకలి కేకలు తప్ప చదువులు ఏ మాత్రం అబ్బుట్టేదని వారు అన్నారు. కాబట్టి తక్షణమే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సివైఎస్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ నాయకులు దారావత్ హరీష్, మండల నాయకులు నితిన్, సంజయ్, ప్రణయ్, చరణ్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ మంత్రి దాస్యం ప్రణయ్ భాస్కర్ వర్ధంతి

ప్రభాతవార్త-హన్మకొండ:



దివంగత మాజీ మంత్రి వర్యులు దాస్యం ప్రణయ్ భాస్కర్ జయంతి, వర్ధంతి సందర్భంగా గురువారం వడ్డేపల్లి ప్రణయ్ పార్క్‌లో ప్రణయ్ భాస్కర్ అభిమానులు, కార్యకర్తలతో కలిసి వారి చిత్ర పటానికి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్,వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు శ్రీ దాస్యం వినయ్ భాస్కర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా అభివృద్ధి కొరకు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అహర్నిశలు కృషి చేశారు అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వేదికగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన గొంతుని వినిపించారు అని అదేవిధంగా ఆ రోజుల్లో తెలంగాణ ప్రాంత రైతుల మరియు కార్మికుల హక్కుల కోసం,సంక్షేమం కోసం కృషి చేసి తెలంగాణ ప్రజల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు,ప్రజల అభిమానాన్ని సొంతం చేసుకున్నారని అన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

రాయపర్తి, జులై 6, ప్రభాతవార్త



మండలంలోని సన్నూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆరెల్లి అశోక్ కుటుంబానికి గ్రామ బీఆర్ఎస్ యూత్ నాయకులు గురువారం బాదిత కుటుంబాన్ని పరామర్శించి 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్థానిక సర్పంచ్ నలమాస సారయ్య, బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బొమ్మెర అశోక్, యూత్ ఉపాధ్యక్షుడు కోల శ్రీకాంత్, వార్డు సభ్యులు దేవరాజు, యూత్ సీనియర్ నాయకులు దొకిండ సంపత్, శివరాత్రి అశోక్, గూబ సంపత్, భరత్, సురేష్, ఫణికుమార్, సంతోష్, యుగేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సామాగ్రి అందజేత

పర్వతగిరి, జులై 6, ప్రభాతవార్త



పర్వతగిరి మండలంలోని ప్రాథమిక పాఠశాల కల్లెడలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు రాత పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లను ఎస్‌టీ యూ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ప్రోత్సహించాలనే సదుద్దేశంతో ఐదు సంవత్సరాల నుండి నాకు తోచిన విధంగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణి చేస్తున్నానని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని విద్యార్థి లందరు బాగా చదువుకొని ప్రయోజకులుగా మారాలని పెద్దయిన తర్వాత మీకు తోచిన విధంగా ఇదర సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్, ఉపాధ్యాయులు నిరంజన్, రాజుకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కృషితోనే నర్సంపేట విద్యాకేంద్రం

**- కంది కృష్ణారెడ్డి**

**చెన్నారావుపేట, జులై 6, ప్రభాతవార్త**

ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక చొరవ, కృషితోనే నర్సంపేట నియోజకవర్గం విద్యా కేంద్రంగా ఏర్పడుతుందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కంది కృష్ణారెడ్డి అన్నారు. నర్సంపేట నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా వైద్య కళాశాలను మంజూరి చేసింది. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో గురువారం ఆ పార్టీ శ్రేణులు బానా సంచాపేల్చి స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు గొడవలు, కొట్లాటలు, అలజడులకు విప్లవాలకు కేంద్రమైన నర్సంపేట నేడు విద్యా కేంద్రంగా వెలుగొందుతుందన్నారు. ఇప్పటికే నర్సంపేటకు ఇంజనీరింగ్ కళాశాలతో పాటు ఎన్నో గురు కులాలు ఉన్నాయన్నారు. ఈ క్రమంలో వైద్య రంగానికి తగిన ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇదే అవకాశాన్ని అందిపుచ్చుకున్న ఎమ్మెల్యే ఇప్పటికే నర్సంపేటకు జిల్లా ఆసుపత్రిని తీసుకొచ్చాం న్నారు. ఇటీవల టీ హబ్ ఉచిత పరీక్షల కేంద్రాన్ని ప్రారంభించారన్నారు. మరో అడుగులు ముందుకు వేసి నర్సంపేటకు వైద్య కళాశాలను తీసుకురావడం ఎంతో గర్వకారణమన్నారు. దీంతో ఈ ప్రాంతంలో అందిరికి ఉన్నత విద్య అందుబాటులోకి వస్తుందన్నారు. రానున్న రోజుల్లో పార్టీ శ్రేణుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుండె మల్లయ్య, జిల్లా



పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, ఆర్ఎస్ఎస్ జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, అమీనాబాద్ సొసైటి చైర్మన్ మురహరి రవి, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, మండల యువ నాయకుడు కంది కృష్ణచైతన్య, మండల కోఆప్షన్ ఎంప గఫర్, గ్రామ పార్టీ అధ్యక్షులు కందగట్ల సాంబయ్య, రాసమల్ల సతీష్, జున్నుతుల మహేందర్‌రెడ్డి, గట్ల రాంబాబు, మూడు రమేష్, నర్మెట్ట సాంబయ్య, సాదు నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లకు నప్పంటించిన ఘనటలో సర్పంచ్ సహా 11మంది అరెస్టు

**నర్సంపేట, జులై 6, ప్రభాతవార్త**



ప్రేమ వివాహం చేసారని యువతి తరుపు బంధువులు యువకుడితో పాటు అతని స్నేహితుల ఇళ్లకు నిప్పు పెట్టిన సంఘటనలో సర్పంచ్ నుండి ఐదురు ద్విచక్రవాహనాలు, పది సెల్‌ఫోన్‌లు రెండు గొడ్డళ్లు మూడు వేటకొడవళ్ళు కర్రలు, డీజిల్ డబ్బాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ మండల రవీందర్, మండల రాజమౌళి, మండల శ్రీను, మండల రమేష్, మండల పైడి, మండల సదయ్య, మండల రాజు, మండల శివ, గడ్డల విష్ణు, మండల రాజు, మండల సదయ్యలు ఉన్నారు. ఈ అరెస్టు సంబందించి ఈస్ట్‌జోన్ డీసీపీ కరుణాకర్ వివరాలను వెల్లడిస్తూ వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ఇటుకాలపల్లి సర్పంచ్ మండల రవీందర్ కుమార్తె కావ్య హనుమకొండలో బిటెక్ చదువుతోంది. రెండేళ్ల క్రితం అదే గ్రామానికి చెందిన జాలిగం రంజిత్ అనే యువకుడితో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. వీరు ఇద్దరు గత నెల 30న దేవాలయంలో వివాహం చేసుకున్నారు. దీన్ని జీర్ణించుకోలేని యువతి తండ్రి గ్రామ సర్పంచ్ అయిన మండల రవీందర్‌తో పాటు అతని తరుపు బంధువులు గత మంగళవారం ఆర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో ప్రేమ వివాహం చేసుకున్నా యువకుడి మిత్రుల ఇండ్లపై దాడులకు పాల్పడిన నిప్పు పెట్టారు. సంఘటనతో లక్షల్లో ఆస్థి జరిగిందని బాధితులు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకున్న నర్సంపేట పోలీస్ దర్యాప్తు చేపట్టారు. నిన్నటి రోజు సాయంత్రం నేరానికి పాల్పడిన నిందితులు నర్సంపేట శివారు ప్రాంతంలో ఖానాపురం వెళ్లే మార్గంలో వున్నట్లుగా పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు వెళ్లి నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా పాల్పడిన నేరాన్ని అంగీకరించారు. నింధితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన నర్సంపేట ఏసీపీ సంపత్‌రావు, ఇన్‌స్పెక్టర్ రమేష్, ఇతర పోలీస్ సిబ్బందిని డీసీపి అభినందించారు.

# జీవితాంతం సీఎం కేసిఆర్‌కు రుణపడి ఉంటా

**- మెడికల్ కాలేజి మంజూరిపై హర్షం**

**- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

**నర్సంపేట, జులై 6, ప్రభాతవార్త**

జీవో నెంబర్ 83 ద్వారా నర్సంపేటకి ప్రభుత్వ మెడికల్ కాలేజీని మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారికి జీవితాంతం రుణపడి ఉంటానని ఎప్పుడు ఆయన వెంట నడుస్తానని గత ఎన్నికల్లో నేను గెలువకపోతే మెడికల్ కళాశాల రావడం జరిగేది కాదు. మెడికల్ కళాశాల ఏర్పాటుకు కృషి చేసిన మంత్రి హరీష్‌రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ ప్రజల సపోర్టు వల్ల ఇంత అభివృద్ధి సాధించాను. నియోజకవర్గ పరిధిలో ఇచ్చిన హామీలన్నీ పూర్తి దశలో ఉన్నాయన్నారు. ఎన్నికల హామీల్లో లేని పనులు ఊహకు కూడా అందని పనులు నియోజకవర్గంలో జరుగుతున్నాయి. నర్సంపేట అభివృద్ధి విషయంఠ జిల్లాలోని ఇద్దరు మంత్రులు సహకారం మరువలేనిది. గతంలో పనిచేసిన ఎమ్మెల్యే పనితీరును నియోజకవర్గ ప్రజలు గమనిస్తూ ఉన్నారు. 2014 ఎన్నికల్లో గెలిచి ఉంటే నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేసే వాన్నన్నారు. సాగునీటి, విద్య, వైద్య రంగంలో ఎనలేని అభివృద్ధి సాధించాం. నాకంటే పెద్దవాళ్లు ప్రపీపక్ష నాయకులు మెడికల్ కాలేజీ మంజూరు విషయంలో ఒక్క ప్రకటన కూడా చేయలేదు. మంచి పని చేస్తే కనీసం స్వాగతించరా అన్నారు. లక్షలాది మందికి ఉపయోగపడే ప్రభుత్వ ఆసుపత్రి వైద్య కళాశాల తీసుకొచ్చినప్పుడు ప్రతిపక్ష వారు రాజకీయాలు పక్కనపెట్టి ఆశీర్వదించాలన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధికి పనులు తీసుకొస్తే ప్రతిపక్ష నేతలు స్టేలు పట్టుకొస్తున్నారన్నారు. వారి కుట్రలను ప్రతి గడప గడపలకు వివరిస్తామన్నారు. ప్రతిపక్ష నాయకులకు నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకునే పనితప్ప వేరే విజయ్ అంటూ లేదు. మెడికల్ కళాశాల మంజూరు చేస్తే కనీసం ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపే కనీసం జ్ఞానం ప్రతిపక్షానికి



లేదన్నారు. మెడికల్ కళాశాల మంజూరు వల్ల జిల్లా ఆసుపత్రికి అదనంగా మరో 250 పడకలు పెంచడం జరుగుతుందన్నారు. మెడికల్ కళాశాలలోనే నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయడానికి సన్నాహాలు. నర్సంపేటకు ఇంత మంచి అవకాశం కల్పించిన తండ్రి సమానులైన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాయిడి రవీందర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ పట్టణ అద్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, నాయకులు గుంటి కిషన్, లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, కాట్ల భద్రయ్య, వంగేటి అశోక్, గోనె యువరాజు, శ్రీధర్‌రెడ్డి, కమలాకర్, మహిపాల్, రాంబాబు, కృష్ణ, చందు, నెక్కొండ ఎంపిపి రమేష్‌నాయక్‌లు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

**దుగ్గొండి, జులై 6, ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని మండల జేపీసీ అధ్యక్షుడు గాదెం రాజాలు అన్నారు. మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ ఆధ్వర్యంలో నిరవదిక సమ్మె గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు రూపాయలు 15600, కారోబార్లకు, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషన్‌లకు 19వేల వేతనం ఇవ్వాలన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికులకు పదిలక్షలు ప్రభుత్వమే ఇవ్వాలన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించి ఆదుకోవాలన్నారు. ఈ సమ్మె కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బ్రహ్మాచారి, సిఐటియు మండల అధ్యక్షులు ముస్కు రాజు, ప్రధాన కార్యదర్శి పొన్నం రమేష్, పుట్టపాక



రాజేందర్, బిక్షపతి, సాంబయ్య, బాబురావు, నర్సయ్య, కృష్ణమూర్తి, తిరుపతి, రమేష్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రధానమంత్రి రాకను వ్యతిరేకిస్తున్నాం



**నర్సంపేట, జులై 6, ప్రభాతవార్త**

ప్రధానమంత్రి ఈ నెల 8న తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లాలకు వస్తున్న ప్రధానమంత్రి పర్యటనను ఐక్య విద్యార్థి సంఘాలు వ్యతిరేకిస్తున్నట్లు గురువారం నర్సంపేట పట్టణంలోని గెస్ట్ హౌస్‌లో ఐక్య విద్యార్థి సంఘాల సమావేశంలో యుఎస్ఎఫ్ఐ భారత ఐక్య విద్యార్థి సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగులిచర్ల సందీప్, ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి దిద్ది పార్థసారథి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారములోకి వచ్చినప్పటి నుండి విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించి యూనివర్శిటీలను పూర్తిగా విస్మరిస్తుందని మండిపడ్డారు. అలాగే నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యలో మతోన్మాద భావాలు లోపించడం వలన విద్యాభివృద్ధి దేశాభివృద్ధి కుంటుపడుతుందని తెలిపారు. జాతీయ విద్యావిధానం పేరుతో రాష్ట్రాల హక్కులను కాలరాసే కుట్రలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని మండిపడ్డారు. యూనివర్శిటీలను సమస్యలకు నిలయాలుగా మారుస్తుంది అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పట్టించుకోకపోవడం వలన ఉన్నత విద్యలో ఫెలోషిపులు చేసి పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తుందని దీనివల్ల పేద విద్యార్థులు ఉన్నత విధూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్శిటీల ఏర్పాటుకు కృషి చేయని కేంద్ర ప్రభుత్వం తక్షణమే వాటి ఏర్పాటుకు అభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏబిఎస్ఎఫ్ బోట్ల నరేష్ వరంగల్ జిల్లా కార్యదర్శి, ఏఐఎఫ్‌డిఎస్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి మారుత నాగరాజ్, విద్యార్థి నాయకులు రాజశేఖర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి



**నర్సంపేట, జులై 6, ప్రభతవార్త**

గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం గురువారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలో భాగంగా నర్సంపేటలోని ఎంపీడీవో ఆఫీసు ముందు జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు హాజరైన సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొరబోయిన కుమారస్వామి,సిఐటియు పట్టణ నాయకులు గడ్డమీది బాలకృష్ణ హాజర కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల పట్ల వివక్షపూరితంగా వ్యవహారిస్తున్నదని బిల్ కలెక్టర్ కారోబార్ వ్యవస్థను నిర్వీర్యం చేసి మల్టీపర్పస్ వర్కర్ పేరా ముద్దు ముద్దు పేర్లతో గ్రామపంచాయతీ కార్మికుల శ్రమను దోచుకుంటూ కార్మికుల చేత వెట్టిచాకిరి చేయించుకున్నారని అన్నారు. కనీస వేతన చట్టాన్ని చెత్తబుట్టలో వేసి తూతూ మంత్రంగా వేతనాలు ఇస్తున్నారని కార్మికులకు ఇచ్చిన హామీలన్ని అమలు చేయాలని లేనిచో రాబోయే ఎన్నికల్లో గ్రామపంచాయతీ కార్మికుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ రిలే నిరాహార దీక్షలో జన్ను శ్రీనివాస్, పొన్నం ఆనంద్, నల్ల మహేందర్, పోలబోయిన శ్రీనివాస్, ఎండీ యాకుబ్ పాషా, ముత్తినేని రమేష్, నాంపల్లి శ్రీశైలం, కుమ్మరికుంట్ల సదానందం, పాకాల మంజుల, చిన్నపెల్లి లతా, చిరకల తదితరులు పాల్గొన్నారు.

# ములుగు గిరిజన యూనివర్సిటీపై ప్రధాని మోడీ స్పష్టత ఇవ్వాలి



**ములుగు రూరల్ ప్రభాతవార్త:** జూలై 8వ తారీకు ములుగులో తలపెట్టిన గిరిజన యూనివర్సిటీ కోసం ఒకరోజు నిరాహార దీక్షకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని, అలాగే సేవాలాల్ సేన తరపున సేవాలాల్ విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్‌నాయక్, రాహుల్ నాయక్ దీక్షలో పాల్గొన్నారు. గిరిజనుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు రాహుల్ నాయక్ పోరిక ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర పునర్విభజన చట్టంలో ములుగు జిల్లాలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని చెప్పి ఇప్పటివరకు తరగతులు ప్రారంభించకపోవడంలో గిరిజనులకు, గిరిజన విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం ఏ విధమైన వ్యత్యాసం చూపిస్తోందో అర్థమవుతుందో అన్నారు. పేదలకు ఎకౌంట్‌లో రూ.15లక్షలు ఇస్తానన్న మామీ ఏమైపోయిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం పెంచిన 10 శాతం రిజర్వేషన్ కేంద్రంలో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బయ్యారంలో ఉక్కు కర్మాగారం తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. ఇవన్నీ రేపటి వరంగల్ మీటింగ్‌లో నోరు విప్పాలని వారు అనానరు. సమస్యలు పరిష్కరించాకే తెలంగాణకు రావాలని రాహుల్ నాయక్ పోరిక డిమాండ్ చేశారు.

# గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

**తాడ్వాయి ప్రభాతవార్త:** తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోక కార్మిక సంఘాల జేఏసీ పిలుపుమేరకు సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండల కేంద్రములో 18 గ్రామపంచాయతీల సిబ్బంది గురువారం జేఏసీ సంఘం మండల అధ్యక్షులు బండారి బుజ్జిబాబు ఆధ్వర్యంలో సమ్మెను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి, 11వ పిఆర్‌సిలో నిర్ణయించిన మినిమం బేసిక్ రూపాయలు రూ.19వేలు వేతనముగా చెల్లించాలి. జీవో నెంబర్ 60 ప్రకారముగా స్వీపర్లకు రూ.15,600, పంప్ ఆపరేటర్స్ ఎలక్ట్రీషన్స్ డ్రైవర్ బిల్ కలెక్టర్లకు రూ.19,500 వేతనం చెల్లించాలని, ఆదివారములు, పండుగ సెలవులు, జాతీయ ఆర్జిత సెలవులను అమలు చేయాలని, ప్రమాదం జరిగిన కార్మికుని కుటుంబానికి రూ.10లక్షలు ప్రభుత్వమే చెల్లించాలని, కరోబార్, బిల్ కలెక్టర్లను పంచాయతీ సహాయ కార్యదర్శిగా నియమి ంచాలి. జీవో నెంబర్ 51ని సవరించాలి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమలు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెను ఉధృతం చేస్తామని



అన్నారు. ఈ కార్యక్రమంలో టిజికెబియు సంఘం మండల అధ్యక్షులు దబగట్ల నారాయణ, విజయలక్ష్మి, రత్నకుమారి, కాంతారావు, గజ్జల జలెందర్, గజ్జెల ప్రభాకర్, 18 గ్రామపంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

## సమ్మెను ఉధృతం చేస్తాం



**కన్నాయిగూడెం, ప్రభాతవార్త :** కన్నాయిగూడెం మండలంలోని 11 గ్రామపంచాయతీల్లో కార్మికులు, ఉద్యోగులు కలిసి మొత్తం 33 మంది వరకు వివిధ విభాగాల్లో పనిచేస్తున్నారు. వారు తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని గతంలోనే సమ్మె నోటీసులు ఇచ్చిన కూడా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాలేదని, అందుకే సమ్మె సైరన్ మోగించడం జరిగిందని గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు సునార్కని సమ్మయ్య తెలిపారు. అలాగే సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగాల క్రమబద్ధీకరణ, మల్టీపర్పస్ విధానం రద్దు చేయడం వంటి ప్రధాన డిమాండ్లతో సమ్మెకు వెళ్ళడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీ ఉద్యోగులకు, కార్మికులను పర్మినెంట్ చేసి ప్రత్యేక బడ్జెట్‌తో ట్రెజరీల ద్వారా వేతనాలు చెల్లించాలని కనీస వేతనం రూ.19వేలు ఇవ్వాలని అన్నారు. అలాగే స్వీపర్‌లకు రూ.15,600, ఎలక్ట్రీషియన్‌లకు, కారోబార్‌లు, పంపు ఆపరేటర్లు, డ్రైవర్‌లు, బిల్ కలెక్టర్లకు రూ.19,500లు ఇవ్వాలని, జీవో నెంబర్ 51న సవరించి, మల్టీపర్పస్ వర్కర్ల విధానం రద్దు చేయాలని, ప్రమాద భీమా రూ.10లక్షలు వర్తింపచేయడంతో పాటు, సర్వీసున్న కార్మికులు, ఉద్యోగులు చనిపోతే కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే భీమాతో పాటు ఈఎస్ఐ, గ్రాడ్యూట్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఉద్యోగులకు కార్మికులకు కనీస వేతనం ఇవ్వడం లేదని, కార్మికులందరూ తాత్కాలిక పద్ధతిలోనే కొనసాగుతున్నారని సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం కనీస వేతనం రూ.19వేలు ఇవ్వాలని, గ్రాట్యూటీ, ప్రమాద భీమా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామపంచాయతీ ఉద్యోగస్తుల, కార్మికుల ఉపాధ్యక్షుడు తల్లడి సురేష్ మాట్లాడుతూ .. బుధవారం మొదలైన సమ్మె ప్రారంభం నుండి స్పందన వచ్చే వరకు కొనసాగించడం జరుగుతుందని అన్నారు. అలాగే గ్రామ పంచాయతీ ఉద్యోగస్తుల కార్మికుల న్యాయమైన డిమాండ్‌ల పరిష్కారం కోసం గతంలోనే సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగిందని, కానీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాలేదని, కనుకనే రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సమ్మెను రాబోయే రోజుల్లో ఉధృతం చేస్తామని అన్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ఈసీ సభ్యులుగా హరికృష్ణ



**ములుగుటౌన్, ప్రభాతవార్త :** జాతీయ మానవహక్కుల కమిటీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఈసీ మెంబర్‌గా ములుగు జిల్లా నూగురి వెంకటాపురం మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు గోగులముడి హరికృష్ణను జాతీయ చైర్మన్ డా.మహమ్మద్ యాసిన్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులుగా డా.మొగుళ్ల భద్రయ్య నియమించారు. ఈ మేరకు ములుగు జిల్ల అధ్యక్షులు పాల్తియా రాజశేఖర్ నాయక్ అధ్యక్షతన రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎలకంటి రాజు నియామకపత్రాన్ని హరికృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఈసీ మెంబర్ నియామకమైన గోగులమూడి హరికృష్ణ మాట్లాడుతూ .. రాష్ట్ర నాయకత్వం తనపై చూపిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పేద ప్రజల పక్షాన నిలబడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండే జాతీయ మానవ హక్కుల కంపెనీ బలోపేతం చేయడానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన జాతీయ చైర్మన్ డా.మహమ్మద్ యాసిన్‌కు, రాష్ట్ర అధ్యక్షులు డా.మొగుళ్ళ భద్రయ్యకు, రాష్ట్ర నాయకులకు, ములుగు జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ములుగు జిల్లాలో రవాణా కార్యాలయ సేవలు ప్రారంభం



**ములుగుటౌన్, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో నూతనంగా ములుగు నుండి జంగాలపల్లి నేషనల్ హైవే రోడ్డులోని లిటిల్ ఫ్లవర్స్ హై స్కూల్ పక్కన అద్దె భవనంలో ఏర్పాటు చేసిన రవాణా కార్యాలయంను, సేవలు ప్రాంతీయ రవాణా అధికారి వేణు,ఎంవీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎస్.క్రిష్ణఆదిత్య గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతులమీదుగా మొదటి డ్రైవింగ్ లెర్నింగ్ లైసెన్స్ పత్రాన్ని వాహనదారునికి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ .. జిల్లాలోని ప్రతి వాహనదారునికి వివిధ అవసరాల కోసం రవాణా సేవలు అందుబాటులో వచ్చాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లా ఏర్పడిన తరువాత కేటాయించిన టీఎస్37 కోడ్‌తోనే రిజిస్ట్రేషన్‌లు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ రవాణా అధికారివేణు, ఎంవీఐ శ్రీనివాస్, క్లర్కు మాదవ్, కానిస్టేబుల్ ప్రభాకర్, కార్యాలయ సిబ్బంది, వాహనదారులు తదితరులు ఉన్నారు.

# ములుగు వార్త

## ములుగు బిజెపిలో ఉత్తముడు

**తండ్రికి తగ్గ తనయుడుగా**

**మాజీ మంత్రి జగన్నాయక్ కుమారుడు**

**పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా ఉత్తమ్ కుమార్**



**ములుగు, జూలై 6, ప్రభాతవార్త :** అతని పేరే ఉత్తం కుమార్... పేరుకు తగ్గట్టుగానే అతని గుణగణాలు... తండ్రిక తగ్గా తనయుడిగా మంచి పేరు... అతడు ఎవరో కాదు మాజీ మంత్రి పోరిక జగన్నాయక్ కుమారుడు ఉత్తమ్ కుమార్. ఈ రోజు ఉత్తమ్ కుమార్ పై ప్రభాతవార్త ప్రత్యేక కథనం. ములుగు జిల్లాతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో మాజీ మంత్రి పోరిక జగన్నాయక్ పేరు తెలియని వారుండరు. నాటి తరం రాజకీయ నాయకుల్లో జగన్నాయక్ ములుగు ఎమ్మెల్యేగా కాంగ్రేస్ పార్టీ నుండి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది, రెండు సార్లు మంత్రిగా పనిచేసి ములుగు ప్రజల్లో మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నారు. ఆ రోజుల్లోనే ములుగు ప్రాంత అభివృద్ధికి కృషిచేసిన గొప్ప నాయకుడు. అతని పెద్ద కుమారుడే పోరిక ఉత్తం కుమార్. అతని పేరులోనే ఉత్తముడని ఉంది. పేరుకు తగ్గట్టుగానే అతని గుణగణాలు ఉంటాయి. తన తండ్రి ఎమ్మెల్యేగా, మంత్రిగా, గిరిజన కో ఆపరేటివ్ చైర్మన్‌గా సుధీర్ఘ కాలంగా పనిచేసిన రోజుల్లో సైతం ఎవరిని నొప్పించని నిఖార్సయిన మనిషి. తండ్రి రాజకీయాల్లో చురుకుగా ఉన్న రోజుల్లో వేలాది మందికి విద్యా, ఉద్యోగాల్లో నిస్వార్థంగా చేయూతనందించారు. డిగ్రీ వరకు చదువుకున్న ఉత్తమ్ కుమార్ ప్రస్తుతం ములుగు జిల్లా కేంద్రానికి రెండు కిలోమీటర్లు దూరంలో ఉన్న తన స్వగ్రామం మదనపల్లి లోనే ఉంటూ వ్యవసాయం పైన దృష్టి పెట్టి వ్యవసాయం చేస్తున్నారు. తనతో పాటు తన భార్య సైతం అతనికి వ్యవసాయ పనుల్లో చేదోడు వాదోడుగా ఉంటూ ఒక మాజీ మంత్రి కొడుకు, కోడలును అనే గర్వం లేకుండా పనులు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. పోరిక ఉత్తం కుమార్ ప్రస్తుతం ములుగు బిజెపి పార్టీలో చేరినా నాటి నుండి జిల్లా క్రియాశీల రాజకీయాల్లో పాల్గొంటున్నాడు. బిజెపి పార్టీలో ములుగు జిల్లాలో జరిగే పార్టీ కార్యక్రమాలకు హాజరవుతూ పార్టీ బలోపేతానికి తనవంతు సహకారం అందిస్తున్నారు. అయితే ములుగు నియోజవర్గంలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి బిజెపి సీనియర్ నాయకుడు, ప్రస్తుత ములుగు జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి తమ పార్టీలో నిబద్ధత కలిగిన నాయకులను చేర్చుకొని పార్టీని మరింత పటిష్టపరుస్తున్నారు.

## సమ్మె నోటీసు అందజేసిన గ్రామ పంచాయతీల సిబ్బంది



**ఏటూర్‌నాగారం, జూలై 6, ప్రభాతవార్త:** ఏటూర్‌నాగారం మండలంలోని 12 గ్రామ పంచాయతీల సిబ్బంది రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు తమ డిమాండ్‌లను పరిష్కరించాలని, లేని పక్షంలో సమ్మెకు సిద్దంగా ఉన్నామని గ్రామపంచాయతీల సిబ్బంది మండల అధ్యక్షులు ఇర్సవడ్ల రాజు ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయ సూపరిండెంట్ ఉమా రాణికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సర్వ వెంకయ్య, వెంకటేశ్వర్లు, రమేష్, లక్ష్మీనారాయణ, మినాజ్, శంకర్, నాగేశ్వరరావు, సమ్మక్క, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో అంగన్వాడీ ఆయా మృతి

**తాడ్వాయి ప్రభాతవార్త:** మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ సెంటర్ 1లో ఆయాగా విధులు నిర్వహిస్తున్న కొండూరు వీరమ్మ కొత్తకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి మృతి చెందారు. వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామప్రజలు విజ్ఞప్తి చేశారు. కాగా మృతి చెందిన వీరమ్మ భర్త కొండూరు మల్సూరు రెండు నెలల క్రితమే మృతి చెందాడు. రెండు నెలల వ్యవధిలోనే భార్యభర్తలు ఇద్దరు మృతి చెందడంతో కుటుంబంలోనే కాకుండా ఆ గ్రామంలో, పరిసర గ్రామాలలో కూడా విషాదఛాయలనుకున్నాయి.

# బయటపడ్డ ఉపాధి హామీ డబ్బుల బాగోతం

-సంతకాలు లేకుండానే డబ్బులు డ్రా
-సంబంధిత అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి



ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల్లో ప్రజలకు అందించే పనికి ఆహార పథకం జాతీయ ఉపాధి హామీ పథకం. ఈ పథకానికి 100 రోజుల పని కోరుతూ అర్జీ పెట్టుకుంటే గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ అర్జీలను పరిశీలించి పని నడిపిస్తారు. కానీ రామన్నగూడెం గ్రామపంచాయతీలో వారం రోజులు రోస్టర్‌లో సంతకాలు పెట్టకుండానే ఓ గ్రూపు సభ్యులు డబ్బులు పొందారు. ఈ విషయం గురువారం గ్రామ సర్పంచ్ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ఆడిట్ చేసిన అధికారులు నేరుగా ప్రజల ముందు పెట్టారు. గత మూడు సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్‌లను వీధుల్లో నుండి తొలగించి పంచాయతీ కార్యదర్శిలకు బాధ్యతలు అప్పగించారు. అదేవిధంగా గడిచిన సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో చాలా అవకతవకలు బయటపడ్డ విషయం తెలిసింది. ఇందులో సంబంధిత అధికారులు పర్యవేక్షణ, తనిఖీలో ఒక్క రోస్టర్‌లో సందర్శించిన తేదీ సంతకాలు లేకపోవడం వల్లనే తప్పులు జరిగినట్లు క్షుణ్ణంగా కనిపించింది. నేడు మండల రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ విషయం మీద తగు చర్యలు తీసుకొని ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిన బాధ్యుల నుండి సొమ్ముని రికవరీ చెయ్యాలని ప్రజలు కోరారు. ఈ గ్రామ సభలో గ్రామసర్పంచ్ దొడ్డ కృష్ణ, కారోబార్ వెంకటేశ్వర్లు, 9 మంది వార్డు సభ్యులకు గాను శ్రీదేవి, పోశాలు హాజరవగా, ఫీల్డ్ అసిస్టెంట్ రఘు, ఆడిట్ అధికారులు, సమస్యల మీద విన్నవించుకోవడానికి వచ్చిన గ్రామప్రజలు పాల్గొన్నారు.

## గామపంచాయతీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ



గోవిందరావుపేట ప్రభాతవార్త:
గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటు గ్రామపంచాయతీ సిబ్బంది డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త అఖిల పక్ష సమ్మెకు పిలుపునివ్వగా ఆ సమ్మెకు కాంగ్రెఎస్ పార్టీ ఆధ్వర్యంలో వెంకటకృష్ణ సంఘీభావం తెలిపి, మాట్లాడారు. ప్రతి గ్రామంలో వ్యర్థాలను తొలగించి, గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దిన పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం అండగా నిలబడి, వారిని ప్రభుత్వ సేవకులుగా గుర్తించి ప్రభుత్వమే జీతభత్యాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, జిల్లా నాయకులు కణతల నాగేందర్‌రావు, సహకార సంఘ పాలకవర్గ సభ్యులు జెట్టి సోమయ్య, స్థానిక ఎంపీటీసీ గోపిదాసు ఏడుకొండలు, మండల మహిళా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జంపాల చంద్రశేఖర్, పొన్నం సాయి, గోపిదాసు వజ్రమ్మ, కట్ల ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## డా.బాబుజగ్జీవన్‌రామ్‌కు భారతరత్న ప్రకటించాలి -ఇరుగుపైడి



గోవిందరావుపేట, ప్రభాతవార్త :
గోవిందరావుపేట మండలంలోని పసరా గ్రామంలో ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో మహాజన సోషలిస్టు పార్టీ సీనియర్ నేత మడిపల్లి శ్యాంబాబు మాదిగ ఆధ్వర్యంలో డా.బాబు జగ్జీవన్‌రామ్ 38వవర్ధంతి సందర్భంగా ఘననివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర ఇంచార్జ్ మహాజన సోషలిస్టు పార్టీ ములుగు జిల్లా ఇంచార్జ్, దళిత రత్న అవార్డు గ్రహీత ఇరుగుపైడి మాదిగ హాజరై జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇరుగుపైడి మాదగి మాట్లాడుతూ .. భారత రాజకీయాల్లో బాబు జగ్జీవన్‌రావు పాత్ర అమోఘమైనదని, ఓటమి ఎరుగని ధీరునిగా ప్రపంచంలోనే సుదీర్ఘకాలం రాజకీయ జీవితంలో ఉన్న ఏకైక చరిత్ర బాబుజీదేని అని, ఆయన అనేక పదవులను అలంకరించారని, కానీ పాలకుల కులవివక్షత వలన భారతరత్నకు నోచుకోలేకపోయారని, భారత ప్రభుత్వం స్పందించి భారతరత్న ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ మండల నాయకులు గడ్డం సారయ్య, తిక్క దుర్గారావు, ఎనగందుల మొగిలి, తోకల రాంబాబు, పసుల భద్రయ్య, నీలాల మల్లేష్, మునిగాల సాంబయ్య, వేల్పుల కృష్ణ, ఆతుకూరి నరేష్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ఏబిఎస్‌ఎఫ్ పక్షాన అభినందన ర్యాలీ



నర్సంపేట, జులై 6, ప్రభాతవార్త
నర్సంపేట ప్రాంతానికి మెడికల్ కళాశాల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ఏబిఎస్‌ఎఫ్ పక్షాన అభినందన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏబి ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ నర్సంపేట ప్రాంతాన్ని విద్యాలయం హబ్‌గా తీర్చిదిద్దుతున్న డివిజన్లోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు ప్రత్యేక గురుకుల ఏర్పాటుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు అదేవిధంగా బుధవారం నర్సంపేట ప్రాంతానికి నూతన మెడికల్ కళాశాల మంజూరుకు కృషి చేసి జీవో ఫార్వర్డ్ చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కి తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుకి ఎబిఎస్‌ఎఫ్ పక్షాన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు భారత్, వినయ్, శ్రీకాంత్, ప్రమోద్, ప్రశాంత్ మరియు నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



చెన్నారావుపేట, జులై 6, ప్రభాతవార్త
మండలంలోని పాపయ్యపేట గ్రామంలో మృతుడి కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శించారు. గ్రామానికి చెందిన గ్రామ పార్టీ కార్యదర్శి ఉప్పరి నర్సింహస్వామి తండ్రి ఉప్పరి సమ్మయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భూక్యగోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్‌యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, బండి హరీష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కంచె ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి

చెన్నారావుపేట, జులై 6, ప్రభాతవార్త
ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ మహాసభను విజయవంతం చేయాలని ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు తిప్పాలపల్లి సోమశేఖర్ అన్నారు. ఇట్టి ఆవిర్భావ సభ నేడు వరంగల్‌లో నిర్వహించనున్నారు. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో గురువారం మహాసభల కరపత్రాలు, వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. ఇదే స్ఫూర్తితో బహిరంగ సభకు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శివకుమార్, జిల్లా కన్వీనర్ కట్ల రాజశేఖర్, నియోజకవర్గ కో ఇన్‌చార్జి విజయ్‌కుమార్, బోయిని జాంబన, అబ్బదాసి దిలీప్, సుంకరి చిరంజీవి, మాతంగి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేల టికెట్ ఇవ్వండి కుడుముల లక్ష్మీనారాయణ

అన్ని నాకే అర్హతలు ఉన్నాయి
నిత్యం ప్రజల్లో ఉండే మనిషిని
మంత్రి సత్యావతి రాథోడ్ కలిసిన కుడుముల



మంగపేట జూలై06, ప్రభాతవార్త
ములుగు నియోజకవర్గంలో తనకు ప్రత్యేక గుర్తింపు ఉందని బిఆర్ఎస్ పార్టీ నుండి టికెట్ ఇస్తే గెలిచి చూపిస్తానని తనకు అన్నీ అర్హతలు ఉన్నాయని, ఉద్యమ సమయంలో మంగపేట మండలంలో కీలకంగా వ్యవహరించానని నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సేవ చేస్తున్నానని తనకు ఎమ్మెల్యే టికెట్ కెటాయించాలని గిరిజన, శిశుసంక్షేమ శాఖా, ములుగు జిల్లా ఇంచార్జి మంత్రి సత్యావతీ రాథోడ్‌ని గురువారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కుడుముల లక్ష్మీనారాయణ హైద్రాబాద్‌లోని మంత్రి నివాసంలో కలిసి ఆమెకు తన వివరాలను అందజేశారు.
ములుగు జిల్లాలో అధికార పార్టీ నుండి బలమైన అభ్యర్థి ఉంటేనే ప్రస్తుత ఎమ్మెల్యేను ఓడించే అవకాశం ఉందని ప్రస్తుతం తనకు ములుగు జిల్లా వ్యాప్తంగా అన్ని వర్గాల నుండి మద్దతు ఉందని
నిత్యం ప్రజా సేవ చేస్తూ ప్రజల మధ్యనే ఉంటున్నానని పార్టీ నుండి టికెట్ ఇప్పించాలని మంత్రి సత్యావతి రాథోడ్‌ను కుడుముల లక్ష్మీనారాయణ కోరారు.

## మాజీ ప్రధాని డా.బాబూ జగ్జీవన్‌రామ్‌కు ఘననివాళి



తాడ్వాయి, ప్రభాతవార్త :
స్వాతంత్ర్య సమరయోదుడు, సంఘ సంస్కర్తగా సమతావాధిగా తన పాలనా దక్షతతో దేశానికి విశేష సేవలందించిన భారత మాజీ ఉప ప్రధాని డా.బాబుజగ్గీవన్‌రామ్ 37వ వర్ధంతి సందర్భంగా అధ్యక్షులు పుళ్ళూరి నరసింహా ఘననివాళులు అర్పించారు. బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్.పీ.శ్రవణ్, మబ్బు సురేష్, పుళ్ళూరీ రాజు, పుళ్ళూరి రామస్వామి, పుళ్ళూరి చిరంజీవి, నిస్సి పాల్, దేవేందర్, మాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ నిరుద్యోగులకు రూ.1లక్ష ఇవ్వాలి

-డివైఎఫ్ఐ ములుగు జిల్లా అధ్యక్షులు సంజీవ

గోవిందరావుపేట ప్రభాతవార్త:
బీసీ నిరుద్యోగులైనటువంటి యువతి, యువకులకు ప్రభుత్వం రూ.1లక్ష నిరుద్యోగ బంధు ఇవ్వాలని డివైఎఫ్ ములుగు జిల్లా అధ్యక్షులు బొచ్చు సంజీవ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో బీసీ నిరుద్యోగ యువతకు రూ.1లక్ష ఇవ్వాలన్న డిమాండ్ మేరకు తహసిల్దార్ ఆఫీస్‌లో సీనియర్ అసిస్టెంట్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల నాయకులు పిట్లల అరుణ్, మాదాసు శ్రావణ్, సిరిబలి జీవన్, గణేష్, అరవింద్, కణాల సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# నరేంద్రమోడీ చలో వరంగల్ ప్రజా సంకల్ప సభను జమప్రదం చేయాలి

**ఇంటింటి ప్రచారం నిర్వహించిన**
**వరంగల్ తూర్పు బిజెపి శ్రేణులు**
**దేశ ప్రధాని వరంగల్ జిల్లాకు**
**రావడం గర్వకారణం**
**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**
**కుసుమ సతీష్ బాబు**



***వరంగల్ జూలై6 ప్రభాతవార్త:***
భారతదేశం ప్రధాని నరేంద్ర మోడీ ఉమ్మడి వరంగల్ జిల్లాకు రావడం ప్రజలు గర్వించదగ్గ విషయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు అన్నారు. గురువారం వరంగల్ తూర్పులో చలో వరంగల్ ప్రజా సంకల్ప సభన జయప్రదం చేయాలని బిజెపి శ్రేణులతో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ నగరంలోని ప్రతి పౌరుడు నరేంద్ర మోడీ సభుకు హాజరు కావాలని అదే మనం దేశం పై ఉన్న భక్తికి నిదృనం అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 13, 19, 20, 21, డివిజన్ లలో బిజెపి శ్రేణుల గడపగడపకు తిరిగి పార్టీలకు మతాలకు అతీతంగా మోడీ సభకు పెద్ద సంఖ్యలో రావాలని విజ్ఞప్తి చేశారు. దేశ సంరక్షణకు పాల్పడాలంటే గౌరవ దేశ ప్రధాని నరేంద్ర మోడీ తిదిగి అధికారంలోకి రావాల్సి ందే అని అన్నారు. బిజెపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు అభిమానులు కార్యోన్ముకులై ప్రతి ఒక్కరిని సభకు తరలించే భాద్యత తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల రఘునారెడ్డి, కనుకుంట్ల రంజిత్, జిల్లా అధికిర ప్రతినిధి మార్టిన్ లూథర్, ఐటీ అండ్ సోషల్ మీడియా కన్వీనర్ ఆడపు వెంకటేష్, కాసు శిల్ప, డివిజన్ అధ్యక్షులు పులిసేరి ఉపేందర్, సుతారి గోపి, జున్ను సుబ్రహ్మణ్యం, బొడ్డు రాకేష్, నాయకులు బైరి మురళి కృష్ణ, అల్లి అజయ్, ఓం ప్రకాష్ కొల్లారియ, పుప్పాల రాజేందర్, చిలువేరు రాజేందర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గన్నారు.

## వరంగల్ త్రినగరిలో 144సెక్షన్

**ఉమ్మడి వరంగల్ జిల్లాలో నోఫ్లైజోన్ గా ప్రకటించిన పోలీసులు**

***వరంగల్ క్రైం జూలై6 ప్రభాతవార్త:***
ఈ నెల 8న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వరంగల్ పర్యటన సందర్భంగా వరంగల్ కమిషనరేట్ పోలీసులు భారీ భద్రత ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రధాన మంత్రి పర్యటించే ప్రాంతాల్లో గగనతలాన్ని నోఫ్లైజోన్‌గా ప్రకటిస్తూ 144 సెక్షన్‌ను ప్రకటిస్తూ వరంగల్ కమీషనర్ ఏ.వి.రంగనాథ్ గురువారం ఉత్తర్వులు జారీచేసారు. ఈ ఉత్తర్వులను అనసరించి ప్రధాన మంత్రి భద్రత దృష్ట్యా నుండి 8 తారీకు వరకు వరంగల్, హనుమకొండ నగరానికి 20 కిలో మీటర్ల పరిధిలోని గగనతలాన్ని నో ఫ్లైజోన్‌గా ప్రకటించడం జరిగిందని గుమికూడటం, ర్యాలీ, సభలు, సమావేశాలు నిర్వహించడం, మైకులు, స్పీకర్లు ఏర్పాటు చేయడంపై నిషేదిందని కావున డ్రోన్, రిమోట్ కంట్రోల్లో పనిచేసే మైక్రో లైట్ ఎయిర్ క్రాఫ్ట్, పారాగ్లైడర్ లాంటివి ఎగరుం పూర్తిగా నిషేధించారు. నిషేదం నేటి ఉదయం 6గంటల నుండి 8తారీకు సాయంత్రం 6గంటలకు అమలులో వుంటుందని ఎవరైన వ్యక్తులుగాని, సంస్థలుగాని ఉత్తర్వులను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



## నరేంద్రమోడీ సభకు ప్రజలు స్వచ్ఛందంగా కదలి రావాలి

**విజయ సంకల్ప సభ ప్రచార రథం ప్రారంభం**

**వరంగల్ తూర్పు నాయకులు వన్నాల వెంకటరమణ**

***వరంగల్ జూలై6 ప్రభాతవార్త:***



ఈ నెల 8న ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ఉమ్మడి వరంగల్ జిల్లాకు వస్తున్న విజయ సంకల్ప సభను విజయవంతం చేయాలని బిజెపి వరంగల్ తూర్పు నాయకులు వన్నాల వెంకటరమణ ఆధ్వర్యంలో గోడ ప్రతులను జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు, ఎర్రబెల్లి ప్రదీప్ రావు నాయకులు అచ్చ విద్యాసాగర్ అతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోడీ పాలనతో దేశాన్ని ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలిపారని అన్నారు. ఈ నెల 8న ప్రధాని మోడీ వరంగల్, హన్మకొండ జిల్లాల్లో పర్యటించనున్న సందర్భంగా ఉమ్మడి జిల్లాలనుండి కార్యకర్తలు నాయకులు అభిమానులు ప్రజలు యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కాజీపేటలో 486 కొట్లతో ఓవర్ హులింగ్ వ్యాగన్ వర్క్ షాప్, వ్యాగన్ తయారీ యూనిట్ ప్రారంభిస్తారని దీంతో పాటు అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, బాకం హరి, ఎరుకల మఘునారెడ్డి, కనుకుంట్ల రంజిత్, పిట్టల కిరణ్, డివిజన్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

**కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి**

***భీమదేవరపల్లి జూలై6 ప్రభాతవార్త:***
దేశంలో పేదప్రజల అభివృద్ధి కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి అన్నారు. గురువారం రోజున పల్లె పల్లెకు ప్రవీణ్ అన్న గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా మాణిక్యాపూర్ గాంధీనగర్ గ్రామాల్లో కాంగ్రెస్ ఆవిష్కరించి అనంతరం గ్రామాల్లో పర్యటించారు. గ్రామీన మహిళలు ప్రవీణ్ రెడ్డికి హారతితో ఘన స్వాగతం పలికారు. అనంతరం అయన మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అధికారంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అభివృద్ధి పనులు మాత్రమే కనబడుతున్నాయని టిఆర్ఎస్ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న పేదవాడికి పక్కా ఇల్లు కట్టివ్వలేని పరిస్థితుల్లో



ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు పదివేల పక్కా ఇల్లు పేదలకు పంచామని రాజోయే ఇన్నికల్లో కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి రుణం తీర్చుకోవాలని హితువు పలికారు. కాంగ్రేస్ అధికారంలోకి వస్తేనే ఇల్లు కట్టుకుంటే 5 లక్షల రూపాయలు, వృద్ధులకు వితంతులకు వికలాంగులకు బీడీ వర్కర్లకు ఒంటరి మహిళలకు చేనేత కార్మికులకు ఎయిడ్స్ బాధితులకు డయాలసిస్ వ్యాధిగ్రస్తులకు 4000 రూపాయల పెన్షన్ మంజూరు చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, మాజీ పిసిసి సభ్యులు చిట్టెంపల్లి ఐలయ్య, మాజీ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మాణిక్య పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం కనకయ్య, మంగ రామచంద్రం, డబ్బా శంకర్, కొడకండ్ల సుదర్శన్, రెడ్డి తాళ్లపల్లి సారయ్య, తాళ్లపల్లి సదానందం, సారబుడ్ల రాజిరెడ్డి, మాడుగుల గోపి గుడి కందుల రాజు అన్నపురం శ్రీనివాస్ గౌడ్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బూత్ కమిటీలతోనే పార్టీ బలోపేతం

**మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి, మహేందర్ రెడ్డి**

***హాసన్‌పర్తి జూలై6 ప్రభాతవార్త:***



పార్టీ బలోపేతానికి బూత్ కమిటీలు కీలకమని మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి. మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం హాసన్‌పర్తి మండలం వర్ధన్న పేట నియోజకవర్గ ఇంచార్జ్ నమిండ్ల శ్రీనివాస్ ఆదేశాల మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగళ్లపల్లి తిరుపతి ఆధ్వర్యంలో పెగడపల్లి సీతానాగారం, పెంబర్తి, బీమారం, గ్రామాలలో బూత్ కమిటీలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా పోరెడ్డి. మహేందర్ రెడ్డి మాట్లాదుతూ రాబోయే రోజుల్లో మరింత కృషి చేసి కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త తన వంతు పాత్ర. వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వట్టే శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు పెంజర్తి గ్రామ సర్పంచ్ జోరికపూల, వర్ధన్నపేట నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జ్ పుట్టతిరుపతి, భీమారం 55 డివిజన్ అధ్యక్షులు సంఘాల ప్రేమ్, మ్యాదర బోయిన రవి, కోడెపాక కిషోర్, గంధ్ర పెద్దన్న, కూకట్ల రమేష్, సూర సుదర్శన్ రెడ్డి, గోపాల్ రెడ్డి కిప్పుల రాజకొమురయ్య, తాళ్లపెల్లి రమేష్, సౌరం సుధాకర్, ఇల్లందుల పహేందర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## మృతుల కుటుంబాన్ని పరామర్శించిన మండల అధ్యక్షులు

***హాసన్‌పర్తి జూలై6 ప్రభాతవార్త:***



మండలం కేంద్రంలోని భైరాన్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ సభ్యులు ఇనుగాల సాయి కృష్ణ ఇటీవల ప్రమాదానికి గురై మరణించగా వారి దశ దిన కర్మలో హాసన్‌పర్తి కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగళ్లపల్లి తిరుపతి మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వట్టే శ్రీనివాస్ రెడ్డి నియోజకవర్గ షోషల్ మీడియా ఇంచార్జ్ పుట్ట తిరుపతి గ్రామ అధ్యక్షులు కళ్ళేబోయిన కుమార్, యూత్ అధ్యక్షులు సంఘ బోయిన రామకృష్ణ, రుద్రారపు అనిల్ రెమిడీ నితిన్ రెడ్డి, కుక్కలరాకేష్ తాళ్ల బిక్షపతి కళ్ళేబోయిన రాజు, ముల్కలబోయిన లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్ 37వ వర్ధంతి వేడుకలు

***భీమదేవరపల్లి జూలై6 ప్రభాతవార్త:***
భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ వర్ధంతి వేడుకలు ఎమ్మార్పీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. గురువారం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బాబు జగ్జీవన్ రాయ్ చిత్రపటానికి పూలమాలవేసి ఎమ్మార్పీఎస్ నాయకులు అయినా రేణిగుంట బిక్షపతి మాట్ల వెంకటాస్వామి నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ పేద బలహీన బడుగు వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోసం అనేక కార్యక్రమాలు నిరళులర్పించి రిజర్వేషన్లు ఎల్లా కాలం ఉండాలని జీవో తీసి అమలు చేయడం జరిగిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రమేష్ ముప్పు రమేష్ బొక్క రాజు మహేందర్ తదితర ఎమ్మార్పీస్ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి



**రఘునాథపల్లి, జూలై 6 ప్రభాతవార్త :** గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలని మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేస్తూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు కూర్చుని సమ్మెకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉమ్మగోని రాజేష్ అధ్యక్షతన సీఐటీయు మండల కన్వీనర్ పొదల నాగరాజు పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులపట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డులు గ్రామపంచాయతీ కార్మికుల శ్రమ ఫలితంగా తీసుకుంటు పంచాయతీ కారినమకుల సమస్యలను మాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12,769గ్రామపంచాయతీలలో సుమారు 50వేల మందికిపైగా జీపీ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. చాలీచాలని వేతనాలతో కుటుంబ భారాన్ని మోస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని వేతనాలు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ట్రెజరరీ ద్వారా వేతనాలు ఇవ్వాలన్నారు. పీఆర్‌సీలో నిర్ణయించిన మినిమం బేసిక్ స్కేల్ రూ.19వేలు చెల్లించాలని, జీవో నెంబర్ 60ప్రకారం స్వీపర్లకు రూ.15,600, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్, డ్రైవర్లు, కారోబార్లకు బిల్ కలెక్టర్లకు రూ.19,500 వేతనాలు ఇవ్వాలని కోరారు. కారోబార్లకు బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలని డిమాండ్‌చేశారు. విధినిర్వహణలో ప్రమాదవశాత్తు మృతిచెందిన సిబ్బంది కుటుంబానికి రూ.10లక్షలు నష్టపరిహారం చెల్లించాలని, ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. కార్మికులపై వేధింపులు అక్రమ తొలగింపులు ఆపివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీపీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ మండలనాయకులు రాపోలు రామూర్తి భిక్షపతి, కర్రెరవి, మోహన్‌బాబు, అయోధ్య, రాజు, పరమేశ్, శంకర్, శేఖర్, యాదగిరి, లక్ష్మీ, మమత, భాగ్యలక్ష్మీ, రాధిక జీపీ కార్మికులు పాల్గొన్నారు.

# మోదీ సభను విజయవంతం చేయాలి



**-మాజీ మంత్రి బాబు మోహన్**

**పాలకుర్తి, జూలై 6 ప్రభాతవార్త :** రేపు వరంగల్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాల్గొనే బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, బీజేపీ రాష్ట్ర నాయకుడు బాబుమోహన్ పిలుపునిచ్చారు. గురువారం మండలకేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్‌హాల్‌లో జరిగిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. వరంగల్ ప్రజల చిరకాల కోరికను నెరవేర్చేందుకు ప్రధానమంత్రి మోదీ 6వేల కోట్ల రూపాయలు అభివృద్ధి పనులను శంకుస్థాపనలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ రైల్వే ఫ్యాక్టరీలో వేలాదిమందికి ఉపాధి దొరుకుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మోదీ ఒక్క రూపాయి ఇవ్వడం లేదని చెప్పడం తగదని అన్నారు. ప్రధాని మోదీ తెలంగాణ రాష్ట్రానికి లక్షల కోట్లరూపాయలు నిధులు వెచ్చించారని ఆయన చెప్పారు. హైదరాబాద్ నుంచి వరంగల్ వరకు చరిత్ర లేని విధంగా నేషనల హైవే రోడ్లు నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రతీ తెలంగాణ పౌరుడు బాధ్యతగా లక్షలాదిగా తరలివచ్చి మోదీ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈసమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు పెదగాని సోమయ్య, ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు భాష, జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, పార్టీ నాయకులు కర్ర శ్రీనివాస్‌రెడ్డి, శ్రీమాన్ దామోదర్‌రెడ్డి, ఉపేందర్, పాపారావు, మండలపార్టీ అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, ఉపేందర్, నవీన్‌రెడ్డి, కుమార్, సుధాకర్, రవి, సురేష్, దుంపల సంపత్, రాములు, కోటేశ్వర్, రాజశేఖర్ పాల్గొన్నారు.




# ఉన్నత చదువులకు దాతల సాయంకోసం ఎదురుచూపు



**జనగామ టౌన్, జూలై 6 ప్రభాతవార్త :** నిరుపేద కుటుంబం నుంచి అప్పులు చేసి ఇంటర్ చైతన్యకాలేజీ, నీట్ కోచింగ్ గాలిదొడ్డిలో ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో చదివి నీట్‌లో అత్యుత్తమ ర్యాంకు సాధించి పైచదువులకోసం ఆర్థిక ఇబ్బందులతో దాతలసాయం కోసం ఎదురుచూస్తున్నాడు జనగామ పట్టణానికి చెందిన శాగ సుశాంత్. జనగామకు చెందిన దివ్యాంగుడు శాగ భాస్కర్‌కు ఇద్దరు కుమారులు కాగా చిన్నకుమారుడు ఇంటర్ చదువుతుండగా, పెద్దకుమారుడు సుశాంత్ ఇటీవల విడుదలైన నీట్‌లో 474మార్కులతో 6,964ర్యాంకు సాధించాడు. కుమారుడు సుశాంత్ చదువులో రాణించి ర్యాంకు తీసుకవచ్చాడనే సంతోషం ఒకవైపు ఉండగా, సుశాంత్‌ను ఎంబీబీఎస్ ఎలా చదివించాలనే వేదనతో తండ్రి భాస్కర్ ఆవేదన వ్యక్తంచేస్తున్నాడు. ఇందుకుగాను సుశాంత్ ఎంబీబీఎస్ కోర్సు పూర్తి చేసేందుకు గాను ఆర్థికసాయంకోసం ఎదురుచూస్తున్నారు. ఎవరైనా దాతలు జనగామ ఎస్‌బీఐ బ్రాంచ్, ఖాతా నంబర్ 30287276423, ఐఎఫ్ఎస్‌సీ-ఎస్‌బీఐఎన్‌0004715 లేదా ఫోన్ పే ద్వారా 9392774775 నంబర్‌కు అందించి సహకరించాలని కోరారు.

# జీపీ ఉద్యోగులను పర్మినెంట్‌చేయాలి



**బచ్చన్నపేట, జూలై 6 ప్రభాతవార్త :** జీపీల్లో తక్కువ వేతనాలకు పనిచేస్తున్న వారందరిని వెంటనే పర్మినెంట్ చేయాలని కారోబార్, బిల్ కలెక్టర్లను అసిస్టెంటు పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని, మల్టి పర్పస్ విధానం రద్దు చేయాలని సీఐటీయు జిల్లా కోశాధికారి చుంచు విజేందర్‌అన్నారు. రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ ఉదోయగులు నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో 60ప్రకారం వేతనాలుపెంచాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేసి సిబ్బంది సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని కోరారు. తమ న్యాయమైన కోర్కెలు ప్రభుత్వం పరిష్కరించే వరకు సమ్మె విరమించబోమని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో జేఏసీ జిల్లా నాయకులు కొమురెల్లి శ్రీనివాస్, ఉద్యోగులు ప్రభాకర్, నాగయ్య, బాబుగౌడ్, శ్రీనివాస్, లలిత, రమేష్, రాజు, భాస్కర్, నవనీత లక్ష్మీ, యాదమ్మ, ఆంజనేయులు, కిష్టయ్య, దేవయ్య, నర్సయ్య, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కడియం బర్త్‌డేను విజయవంతం చేయాలి



**చిల్పూర్, జూలై 6 ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ కడియం శ్రీహరి జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కొయ్యడ రాందాస్ పిలుపునిచ్చారు. ఈనెల 8న జరిగే కడియం జన్మదిన వేడుకల సందర్భంగా ప్రతీ గ్రామంలో కేక్ కటింగ్ చేసి అంగరంగ వైభవంగా వేడుకలను నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు.

# తపాలశాఖ ద్వారా విదేశాలకు పార్శిల్ సర్వీసు ప్రారంభం


**-పోస్టల్ ఏఎస్పీ మూల రమాదేవి**




**జనగామ టౌన్, జూలై 6 ప్రభాతవార్త :** తపాలశాఖ ద్వారా తక్కువ ఖర్చుతో విదేశాలకు పార్శిల్ సర్వీసు ప్రారంభించడం జరిగిందని పోస్టల్ ఏఎస్పీ మూల రమాదేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా మూల రమాదేవి జనగామ ప్రధాన తపాల కార్యాలయంలో విదేశాల పార్శిల్ సర్వీస్ కరపత్రాలు బ్యానర్ జారీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జనగామ ప్రధాన తపాల కార్యాలయంలో ఈనెల 1నుంచి డాక్ ఘర్ నిర్యత్‌కేంద్ర సర్వీస్ ద్వారా తక్కువ ఖర్చుతో విదేశాలకు సులభంగా పార్శిల్స్ పంపించబడునని తెలిపారు. ఈ సర్వీసును వినియోగదారులు తమ జీఎస్‌టీ నంబర్, పాన్‌కార్డుతో ఎగుమతి, దిగుమతి కోడ్ రిజిస్ట్రేషన్ అయిన పిదప తమ కరెంట్ అకౌంట్ బ్యాంక్ ఖాతాతో అనుసంధానమైన ఆథరైజ్డ్ డీలర్ కోడ్(ఏడీకోడ్) తీసుకుని సంబంధించిన తపాల కార్యాలయాల్లో డీ.న్.కే వెబ్ పోర్టల్ ద్వారా తమ ఇంటివద్దనే విదేశాలకు పంపే పార్శల్ బుక్ చేసిన పిదప, తపాలాశాఖ బట్వాడ సిబ్బంది ఇంటివద్దకు వచ్చి కలెక్ట్ చేసుకుంటారన్నారు. ఈ సేవలు అందుబాటులోకి వచ్చినట్లు రమాదేవి తెలిపారు. ఈ సదవకాశాన్ని జనగామ పట్టణ పరిసర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెడ్‌పోస్టమాస్టర్ బ్రహ్మేశ్వర్‌సింగ్, డీపీయం అజయ్‌కుమార్, ట్రెజరర్ యాదగిరి, మెయిల్ ఓవర్సీర్ జి.మల్లారెడ్డి తపాలశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి విస్తృత పర్యటన

**లింగాలఘణపురం, జూలై 6 ప్రభాతవార్త :** లింగాలఘణపురం మండలంలో భారస రాష్ట్ర యువ నాయకులు, జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈసందర్భంగా నెల్లుట్ల గ్రామంలో అంబాల క్రాంతి ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి ఆస్పత్రిలో చికిత్స అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. కిష్టగూడెం గ్రామంలో బారాస యువ నాయకులు ప్రశాంత్ సోదరుడు గణేష్ అనారోగ్య సమస్యతో ఆస్పత్రిలో చికిత్స అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించారు. అదేవిధంగా చీటూరు గ్రామంలో భారాస నాయకులు వాతల పరుశరాములు తండ్రి బాలనర్సయ్య ఇటీవల మరణించగా నేడు స్వగృహంలోప రామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. నేలపోగుల గ్రామంలో ఎర్రమల్లేశ్ అనారోగ్యంతో ఇటీవల మరణించగా నేడు వారి స్వగృహంలో కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# సుభద్ర మృతదేహానికి రీ-పోస్టుమార్టం



**బచ్చన్నపేట, జూలై 6 ప్రభాతవార్త :**

మండలంలోని సదాశివపేటలో ఇటీవల హత్యకు గురైన గుండని సుభద్ర మృతదేహానికి గురువారం వరంగల్ కెఎంసీ ఫోరెన్సిక్ బృందం రీపోస్టు మార్టం నిర్వహించింది. నర్మెట సీఐ నాగబాబు, బచ్చన్నపేట,నర్మెట ఎస్ఐలు శ్రావణ్‌కుమార్, అనిల్‌కుమార్ పర్యవేక్షణలో గురువారం రీ పోస్టుమార్టంకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈసందర్భంగా ఫోరెన్సిక్ బృందం డాక్టర్ ఖాజామోయినుద్దీన్, రాజమాలిక్ ఖాన్, మౌనిక బృందం సుమారు గంటసేపు సుభద్ర మృతదేహానికి రీపోస్టుమార్టం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మృతదేహం ఫోటోలు తీసుకున్నామని, శాంపిల్స్ గతంలోనే సేకరించామని వెల్లడించారు. పోస్టుమార్టం రిపోర్టులు వచ్చేసరికి రెండు వారాలు అవుతుందని తెలిపారు. కాగా, సుభద్ర కుటుంబ సభ్యులు తమ కుమార్తెను హత్యచేశారని ఫిర్యాదు మేరకు సీపీ రంగనాథ్ నేతృత్వంలో ఈ రీపోస్టుమార్టం జరిగిందన్నారు. కార్యక్రమంలో సుభద్ర కుటుంబ సభ్యులు, తహసీల్దార్ గంగాభవాని, రెవెన్యూ అధికారులు, పోలీసులు, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**-హత్యచేసిన వారిని వదిలేదిలేదు..**

సుభద్రను హత్యచేసిన వారిని వదిలేదని లేదని ఎంతటి వారైనా శిక్షపడాల్సిందేనని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. గత ఏడాది అక్టోబరులో హత్యకు గురికాబడ్డ సుభద్ర కేసు ఇప్పటివరకు తేల్చకోవడం న్యాయం కాదన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని భూములు సంపాదించడం కాదని, అడ్డువస్తే హత్యలు చేయించడం సరికాదన్నారు.

## దేశ తొలి ఉపప్రధాని సమతావాది బాబుజగ్జీవన్‌రామ్

**-ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**



**స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 6 ప్రభాతవార్త :**

బాబు జగ్జీవన్ రామ్ 37వ వర్ధంతి సందర్భంగా స్టేషన్‌ఘన్‌ఫూర్ డివిజన్‌కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందుగల బాబుజగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద గురువారం నిర్వహించిన వేడుకలలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 27ఏళ్లకే శాసనమండలి సభ్యుడిగా ఎన్నికై అతిచిన్న వయసులో శాసనమండలికి ఎన్నికైనా సభ్యుడిగా రికార్డు సృష్టించిన స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్‌రామ్ అని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ చైర్మన్ మారపాక రవి, సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, జిల్లానాయకులు తోట సత్యం, గోవిందు అశోక్, గుర్రం యేసుబాబు, శంకర్, దేవయ్య, యూత్‌నాయకులు మారపల్లి ప్రసాద్, మల్లేశ్ పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జగ్జీవన్‌రామ్ దళితులకు చేసిన సేవలు మరువలేనివని, ఈసందర్భంగా గుర్తుచేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నీల ఐలయ్య, ఈవో సత్యనారాయణ, వార్డుసభ్యులు, పాల్గొన్నారు.

## రాములు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ పోచంపల్లి

లింగాలఘణపురం, జూలై 6 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలోని నెల్లుట్ల రోడ్డులోగల భ్రమరాంబ కన్వెన్షన్ హాల్ నందు లింగాలఘణపురం మండలం పటేల్‌గూడెం గ్రామానికిచెందిన స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అధికార ప్రతినిధి బోయిని రాజు తండ్రి కీ.శే.రాములు దశదిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి గురువారం హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని, సంపతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లింగాలఘణపురం జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి, వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, ఎంపీటీసీ తీగల సిద్దుగౌడ్, బండ యాదగిరిరెడ్డి, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఋషిగంపల ఆంజనేయులు, దిశా కమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మి, తీగల శ్రీనివాస్‌గౌడ్, గుర్రం బాలరాజు, బొల్లంపల్లి మహేందర్, కొత్తకొండ గంగాధర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగ్‌లు, పుస్తకాలు పంపిణీ



**బచ్చన్నపేట, జూలై 6 ప్రభాతవార్త :**

మండలకేంద్రంలోని ఇందిరానగర్‌లోని విద్యార్థులకు ఏపీరాక్ టెక్నో సంస్థ ఆద్వర్యంలో ఉచితంగా బ్యాగులు, పుస్తకాలు అందించారు. పాఠశాలలో చదువుతున్న 130మంది విద్యార్థులకు సుమారు 1.10లక్షల విలువ ఉంటుందని సంస్థ బాధ్యులు వెల్లడించారు. ఇందులో నోట్‌బుక్స్, జామెట్రి బాక్సు, పెన్,పెన్సిల్, డ్రాయింగ్ పుస్తకాలు ఉన్నాయని తెలిపారు. మాజీ జడ్పీటీసీ వేముల స్వప్నసాగర్ ప్రోత్సహంతో సంస్థ వారు ఈ కార్యక్రమం తీసుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముశిని వేణుగోపాల్ తెలిపారు. కార్యక్రమంలో వేముల విద్యాసాగర్, ఉపాధ్యాయులు, పద్మకుమారి పాల్గొన్నారు.

## పాఠశాలల పనుల పురోగతిపై సమీక్ష

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

కలెక్టర్ మినీ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ జిల్లాలోని మన ఊరు మనబడి పథకం కింద జరుగుతున్న పనుల పురోగతిపై గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో 30పాఠశాలలు ప్రారంభం జరిగిందని, 15పాఠశాలలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నట్లు గుర్తించారు. 31పాఠశాలల్లో సివిల్ పనులుపూర్తి కాగా, అదనపు పనులు పురోగతిలో ఉన్నట్లు, 92పాఠశాలల్లో సివిల్ పనులు పురోగతిలో ఉన్నాయని గుర్తించి ఇట్టి పనులను నెలరోజుల్లోగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. సమీక్షలో డీఈవో కె.రాము ఈ డ్రిస్టిక్ మేనేజర్ దుర్గారావు, ప్లానింగ్ కోఆర్డినేటర్ రాజు, రామరాజుతోపాటు ఇంజనీర్లు చంద్రశేఖర్, హుస్సేన్, నరేందర్, వినయ్‌బాబులతోపాటు మండల నోడల్ అధికారులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికపై గ్రామసభ

**- తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్**



**స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 6 ప్రభాతవార్త :**

మండలంలోని నమిలిగొండ గ్రామానికి మంజూరైన డబుల్‌బెడ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కొరకు గ్రామంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ పూల్‌సింగ్ మాట్లాడుతూ గ్రామానికి మొత్తం 30డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. అందులో భాగంగా 513దరఖాస్తులు రాగా రెవెన్యూ అధికారులు సర్వేచేసి అందులో ఎంపిక చేసిన 36మంది లబ్ధిదారుల పేర్లను గ్రామసభ నందు చదివి వినిపించడం జరిగిందన్నారు. ఎంపికైన లబ్ధిదారుల జాబితా విషయంలో ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకంగా ఇవ్వమని గ్రామస్తులకు తెలియచేశామన్నారు. అభ్యంతరాలను సరిచూసుకుని మరల సర్వేచేసి రెండవ రగామసభ నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేస్తామని తెలియచేయడం జరిగిందని తహసీల్దార్ తెలిపారు. సర్పంచ్ ద్యాగల ఉప్పులస్వామి, ఎంపీటీసీ రజాక్‌యాదవ్, ఆర్ఐలు అర్జున్, రవీందర్, ఉపసర్పంచ్ రామచందర్, పంచాయతీ సెక్రటరీ జేసుమణి, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కు అందచేత



**పాలకుర్తి, జూలై 6 ప్రభాతవార్త :**

ఇటీవల కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మరణించడంతో ఆ బాధ్యత కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కును కాంగ్రెస్‌పార్టీ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అందచేశారు. గురువారం మండలంలోని సిరిసన్నగూడెం గ్రామానికి చెందిన సంపత్ కొన్ని నెలల క్రితం ప్రమాదవశాత్తు, బిల్డింగ్‌పై నుంచి పడి మరణించగా, మృతుడి భార్య రజితకు కాంగ్రెస్ పార్టీ 2లక్షల ఇన్సూరెన్స్ చెక్కును పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అందించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ఆమె అన్నారు. కాంగ్రెస్‌పార్టీ ప్రతీ కార్యకర్త కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండదండ ఉంటుందని తెలిపారు. ప్రతీ కార్యకర్త పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు చక్రాల రఘు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శ్రీహరి జన్మదిన వేడుకలకు తరలిరండి

**రఘునాథపల్లి, జూలై 6 ప్రభాతవార్త :**

ఈనెల 8న జరిగే ఎమ్మెల్సీ కడియం శ్రీహరి జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని మాజీ జడ్పీటీసీ, జిల్లా రైతుసమన్వయ సమితి సభ్యులు మారుజోడు రాంబాబు అన్నారు. గురువారం మండలకేంద్రంలో ఆయన నివాసంలో మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో 10గంటలకు వేడుకలు ముగించుకుని 11.30గంటల వరకు మండలకేంద్రానికి చేరుకుని భారీ ర్యాలీ, కోలాటాలతో అన్ని గ్రామాల నుంచి తరలి ఏఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో కేక్ కటింగ్‌తోపాటు అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి కృష్ణరెడ్డి, సర్పంచ్‌లు తూముకుంట్ల సురేందర్‌రెడ్డి, కొమురయ్య, మాజీ వైస్ ఎంపీపీ మల్కాపురం లక్ష్మయ్యగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెంచురమేష్, యాకూబ్, పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## సింగరేణి అద్దె వాహనాల సమ్మె మొదటి రోజు విజయవంతం

*భూపాలపల్లిరూరల్, జూలై06, ప్రభాతవార్త*

భూపాలపల్లి సింగరేణి ఏరియా జీఎం కార్యాలయంలో గురువారం సింగరేణి భూనిర్వాసితుల వెహికిల్స్ ఓనర్స్ అసోసియేషన్ తమ డిమాండ్లను పరిష్కరించాలని చేపట్టిన సమ్మె మొదటి రోజు విజయవంతంగా ముగిసింది. సమ్మెతో సింగరేణి సెక్యూరిటి విభాగం, ఓపెన్‌కాస్టులలో సింగరేణి గనులకు సంబందించిన ట్రాన్స్‌ఫోర్ట్ పూర్తిగా నిలిచిపోయింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అద్యక్షుడు జాడి అశోక్ మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరటం జరిగిందని, ఇందుకు సానుకూలంగా సింగరేణి యాజమాన్యం స్పందించని పక్షంలో సమ్మె చేయటం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూపతి నరేష్, నూనే సంజీవ్, బుర్ర రాజయ్యగౌడ్, జాడి తిరుపతి సుమారు 60 మంది ఓనర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పధకాలను సద్వినియోగం చేసుకోవాలి

### బహిరంగ సభను విజయవంతం చేయాలి

*భూపాలపల్లిరూరల్, జూలై06, ప్రభాతవార్త*

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఈనెల 8న ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిర్వహించే ప్రధానమంత్రి మోది హాజరు అవుతున్నందున విజయవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఓబీసీ మోర్చా అద్యక్షుడు దొంగల రాజేందర్ అన్నారు. ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా విజయవంతం చేయటం కోసం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడి ప్రభుత్వం అనేక సబ్సిడి పధకాలను అమలు చేస్తుండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తాము అమలు చేస్తున్నట్లు ప్రచారం చేస్తుందని, నిధులు విడుదల చేసేదే కేంద్ర ప్రభుత్వం కాగా పధకాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుందని అన్నారు. కేంద్రం విడుదల చేస్తున్న నిధులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ పథకాలుగా ప్రచారం చేస్తుందని, ఈ విషయంను తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వివరించాలని కోరారు. 9 కాలంలో కేంద్రంలో బీజేపి ప్రభుత్వం అన్ని వర్గాలకు చెందిన వారికి సంక్షేమ పధకాలను అమలు చేస్తుండగా బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం కేంద్రం విడుదల చేస్తున్న నిధులతో తాము అమలు చేస్తున్నట్లు ప్రచారం చేస్తుందన్నారు. ఈ నెల 8న దేశ ప్రధాని నరేంద్ర మోది ఉమ్మడి వరంగల్ పర్యటనకు వస్తున్న క్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బట్టు రవి, కంబాల రాజయ్య, మందల రఘునాథరెడ్డి, సూర మహిపాల్, నాంపల్లి కుమార్, గంగాధర సమ్మయ్య, తాండ్ర హరీష్, శివనాత్రి వేణు, నీలాల నరసయ్య, గాదం దేవేందర్, బెల్లంకొండ గోపి, అప్పల వీరయ్య, లకావత్ రఘురాం తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

*భూపాలపల్లి, జూలై06, ప్రభాతవార్త*

ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్ట్ ఉద్యోగుల సంఘం జిల్లా అద్యక్షులు కట్ట రాంచంద్రమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల అయిలయ్య డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో గురువారం వారు మాట్లాడుతూ నగదు రహిత వైద్యం అన్ని వైద్యశాలల్లో పనిచేయాలని, కరువు భత్యం బకాయిలను వెంటనే చెల్లించాలని, 65 సంవత్సరాల నుండి అడిషినల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ చెల్లించాలని, ఆదాయం పన్ను నుండి మినహాయించాలని, ప్రతి నెల 1న పెన్షన్ చెల్లించాలని, 398 వేతనంతో పనిచేసిన ఉపాద్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్‌లు ఇచ్చి పెన్షన్ బెనిఫిట్ కల్పించాలని, న్యూ పిఆర్‌సి 2023లో వెంటనే అమలు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నాయకులు గాదె పోచయ్య, మందల చంద్రారెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ పకడ్బందిగా అమలు చేయాలి

*భూపాలపల్లి, జూలై06, ప్రభాతవార్త*

ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీ రిజర్వేషన్ పకడ్బందిగా పాటించాలని బీసీ సంక్షేమ కమిటీ చైర్మన్ వై అంజయ్య అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటించిన బీసీ కమిటీ చైర్మన్ అంజయ్య, కమీషన్ సభ్యులు, ఎంఎల్‌సి మల్లేశం, నీటిపారుదల శాఖలో వెనకబడిన తరగతులకు సంబందించిన రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుపై సంబందిత అధికారులతో గురువారం ఇల్లందు క్లబ్ హౌజ్‌లో సమీక్ష నిర్వహించారు. నీటిపారుదల శాఖలో రిజర్వేషన్‌లను తప్పకుండా పాటించాలని ఆదేశించారు. నీటిపారుదల శాఖ ఈఎంసి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆయకట్టు అభివృద్ధి



శాఖ పరిధిలో 31 విభాగాల్లో మొత్తం 7214 మంది పనిచేస్తున్నారని, అందులో బీసీ ఉద్యోగులు 3572 మంది ఉన్నారని తెలిపారు. ఈ సమీక్షలో కలెక్టర్ భవేశ్‌మిశ్రా, ఎంఎల్‌ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రూ.4లక్షల ప్రమాద భీమా చెక్కుల పంపిణీ

*చిట్యాల, జూలై 6, ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీ, నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. మండలంలోని తిరుమలాపూర్ గ్రామ శివారు రామచంద్రపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త గాజ రమేష్, మండలకేంద్రానికి చెందిన గోల్కొండ రమేష్‌లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. పార్టీ సభ్యత్వ ప్రమాద భీమా ఇన్సూరెన్స్ రూ.4లక్షల విలువ చెక్కులు మంజూరు కాగా ఎమ్మెల్యే మృతుల కుటుంబాలను కలిసి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీ గొర్రె సాగర్, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, యూత్ అధ్యక్షుడు తౌటం నవీన్, సర్పంచ్ పూర్ణచందర్ రావు, ఎంపిటీసీ కటుకూరి పద్మ-నరేందర్, నాయకులు గుండా రవీందర్, అల్లం రవీందర్, రమణా చారి, చేరి రవి, బుర్ర రాజు, పెరుమాండ్ల రవీందర్, కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి, సరోజన, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## పార్లమెంట్‌లో ఎస్సీల వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలి

### -ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ విజయ్ కుమార్

*చిట్యాల, జూలై 6, ప్రభాతవార్త*



ఎస్సీల వర్గీకరణ బిల్లును వర్షాకాలం పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పిఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో తలపెట్టనున్న ఛలో వరంగల్ మహసభ వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మండల కన్వీనర్ నేరేళ్ల ఓదేలు ఆమదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో విజయ్ కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు పర్లపల్లి భద్రయ్య, రవి, బొగ్గు ప్రభాకర్, జాలిగపు సారయ్య, నేరేళ్ల పోచయ్య, పర్లపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో టీబీజీకేఎస్ అవినీతికి గోరికడతాం

### సింగరేణిలో బిఎంఎస్ జండా ఎగురవేస్తాం

*భూపాలపల్లి, జూలై06, ప్రభాతవార్త*

గని కార్మికుల కుటుంబాలకు పట్టెడు అన్నం పెట్టే సింగరేణి తల్లిని కాపాడుకుంటామని, టీబీజీకేఎస్ అవినీతికి గోరి కట్టి సింగరేణిలో బీఎంఎస్ జండాను ఎగురవేస్తామని బీఎంఎస్ భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని బ్రాంచీ కార్యాలయంలో గురువారం విలేకరులతో అప్పాని శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణిలో తెలంగాణ ఉద్యమ ముసుగులో కార్మిక వర్గాన్ని మోసం చేస్తూ 13 దశాబ్దాల పాటు బడుగు బలహీన వర్గాలకు పట్టెడు అన్నం పెట్టే సింగరేణి సంస్థ కార్మికులను వారి కుటుంబ సభ్యులను కన్నబిడ్డల వలే వాడుకొని ఆదుకుంటున్న సంస్థను సీఎం కేసిఆర్ ప్రభుత్వం సర్వనాశనం చేస్తుందని ఆరోపించారు. స్వరాష్టంలో 35 రోజులు పాటు సమ్మె చేసి అనేక పోరాట కార్యక్రమాలు, ఆందోళన కార్యక్రమంతో సాధించుకున్న తెలంగాణలో ఇప్పుడు జరుగుతున్న వాస్తవంను కార్మిక వర్గం గుర్తించాలని, సింగరేణిలో కేసిఆర్ ప్రభుత్వం చేస్తున్న దోపిడి అవినీతి గుర్తించాలని కోరారు. తాడిచర్ల బ్లాక్‌ను సింగరేణికి అప్పగిస్తే ఎవరి బినామిగా మారిందో తెలువదా అని, కోయగూడెం బొగ్గు బ్లాకులో వేసిన టెండర్ బినామినో గుర్తించాలని, లిక్కర్ స్కామ్ అరవింద చరత్‌చంద్ర ఎవరి బినామీ అని వారికి కోయగూడెం బ్లాక్ ఎలా వచ్చాయే ప్రకటించాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం బొగ్గు బ్లాకుల టెండర్‌లలో పాల్గొనటానికి 5 లక్షల చొప్పున 5 టెండర్ ఫాంలను 25 లక్షలకు కొనుగోలు చేసి ఒరిస్సా టెండర్‌లలో పాల్గొని, తెలంగాణ బొగ్గు బ్లాకుల టెండర్‌లలో పాల్గొనకుండా సింగరేణికి అడ్డుపడ్డది ఎవరో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వారసత్వ ఉద్యోగాల పేరుతో మెడికల్ బోర్డులో జరుగుతున్న అవినీతికి టీబీజీకేఎస్ చేతకాని తనం కాదా అని ప్రశ్నించారు. కోలిండియాలో చెల్లిస్తున్న అలవెన్స్‌లపై మాఫీ సింగరేణిలో ఎందుకు వర్తింపచేయటం లేదని అన్నారు. కోలిండియాలో కాంట్రాక్ట్ కార్మికులకు రోజుకు 935 చెల్లిస్తుండగా సింగరేణిలో మాత్రం 435 చెల్లిస్తున్నారని, ఇందుకు సింగరేణిలో శ్రమకు దోపిడి అవుతున్నది ఏవరో చెప్పాలన్నారు. సింగరేణి కార్మికుల శ్రమతో లాభాలను తీసుకువస్తుండగా ట్రాన్స్‌కో, జెన్‌కో సంస్థకు ఎందుకు బకాయిలు చెల్లించటం లేదని అన్నారు. 2002లో సింగరేణిలో జాయింట్ యాక్షన్ కమిటీ పేరుతో 17 రోజుల పాటు సమ్మె చేసి సాధించుకున్న అగ్రిమెంట్ ప్రకారం బొగ్గు వెలికితీత పనులు సింగరేణి కార్మికులతో చేపట్టాలని ఉండగా సింగరేణిలో ఎందుకు ప్రవేట్ సంస్థలకు బొగ్గు వెలికితీత పనులు కేటాయించటం జరుగుతుందని, ఈ విషయంలో టీబీజీకేఎస్ విధానం స్పష్టం చేయాలని అప్పాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సింగరేణిలో అవినితి టీబీజీకేఎస్‌కు గోరి కట్టాలని, కార్మిక వర్గం కోసం పోరాటాలు చేస్తున్న బీఎంఎస్‌న వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లం శ్రీనివాస్, కే భాస్కర్, అన్నం శ్రీనివాస్, వి.సుజేందర్, సాంబయ్యగౌడ్, రఘుపతిరెడ్డి, పాండ్రాల మల్లేష్, జనార్ధన్, బత్తుల స్వామి, రేణుకుంట్ల మల్లేష్, కడారి శంకర్, ఎండి యూసుఫ్, సదానందం, దామోదర్, మదుకర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి భూమి కోసమే పోరాటాలు

కురవి, జూలై6, ప్రభాతవార్త



ప్రభుత్వ అసమర్థ విధానాలతో నివాసన స్థలాలు లేని పేదవారికి భూమి సాధించే వరకు కమ్యూనిస్టులు రాజీలేని భూ పోరాటాలు కొనసాగిస్తున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం పేదల వేసుకున్న గుడిసెలను సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతి పేదవానికి ఇంటిస్థలాన్ని కేటాయించి అందులో ఇళ్లు కట్టించి ఇస్తామని చెప్పిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి పదేళ్ల కావొస్తున్నా నేటికి పేదవానికి భూమి ఇవ్వలేదని విమర్శించారు. ప్రభుత్వాలు పేదలు వేసుకున్న గుడిసెలు వేసుకున్న స్థలాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, నల్లు సుధాకర్‌రెడ్డి, కర్ణం రాజన్న, పొగుల శ్రీనివాస్‌గౌడ్, నెల్లూరు నాగేశ్వర్‌రావు, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, బసవ కొమురయ్య, దొంతు రామ్మూర్తి, బుర్గుల కృష్ణ, అప్పల వెంకన్న, వీరన్న, రవి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సమస్యను పరిష్కరిస్తా

సీరోలు, జూలై6, ప్రభాతవార్త



నియోజకవర్గంలోని ప్రతి పల్లెను, తండాలో పర్యటించి సమస్య లన్నింటిని తెలుసుకొని పరిష్కరిస్తామని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. గురువారం రూ.2కోట్లతో వంతెన, 75లక్షలతో బీటిరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నియోజకవర్గంలో ఇప్పటికే ఎంతో అభివృద్ధి చేశానని ఇంకా చేస్తూనే ఉంటానన్నారు. ముడవసారి కేసీఆర్‌ను ముఖ్య మంత్రి అయ్యేలా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తొట లాలయ్య, బజ్జూరి ఉమాపిచ్చిరెడ్డి, ఎంపిపి గుగులోతు పద్మావతిరవినాయక్, ముండ్ల రమేష్, దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, గార్లపాటి వెంకట్‌రెడ్డి, చింతపల్లి సర్పంచ్ మల్లు హరీశ్వర్‌రెడ్డి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అజాగ్రత్తగా ఉండరాదు


మహబూబాబాద్, జూలై6, ప్రభాతవార్త



సమాజంలో రోజురోజుకు అసాంఘిక శక్తులు పెరిగిపోతు న్నాయని మహిళలందరు అజాగ్రత్తగా ఉండరాదని షీ టీమ్ ఎస్సై సునంద అన్నారు. మహర్షి విద్యాలయంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ.. అమ్మాయిలు వివిధ గ్రామాల నుండి వస్తుంటారని, ఎవరిని గుడ్డిగా నమ్మరాదని తమ వ్యక్తిగత ఫొటోలు, విషయాలను సోషల్‌మీడియాలోగాని, ఇతరులకు గాని షేర్ చేయెద్దన్నారు. అట్టి ఫొటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్‌మెయిల్‌చేసే అవకాశం ఉందని ఎవరైనా అలా చేస్తే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్‌కు సంప్రదించాలన్నారు. షీ టీమ్‌కు పిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. షీటీమ్ కార్యాలయానికి రాలేని సందర్భంలో షీటీమ్ వాట్సప్‌నెంబర్స్ 8712656935, 7901142009 లను సంప్రదిస్తే వారే మీ వద్దకు వచ్చి తగిన చర్యలు తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, సెక్రటరీ సుధాఅర్జున్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కళ్యాణ్‌కుమార్, షీ టీమ్ సిబ్బంది రమేష్, ఊర్మిళ, జోత్స్న, మంగిలాల్, రాంబాబు, బెబీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణాలు పాటించని పాఠశాలల గుర్తింపు రద్దుచేయాలి

మహబూబాబాద్ రూరల్, జూలై6, ప్రభాతవార్త



ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు గుగులోతు శివవర్మనాయక్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. జిల్లాకేంద్రంలోని శ్రీచైతన్య, ఏకశిల పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలను అధిక ధరలకు విక్రయిస్తున్నారన్నారు. ఇష్టారీతిలో ఫీజులను వసూలు చేస్తున్నారని, అక్షరాలను నేర్పే విద్యాసంస్థలు నేడు అక్షరాలను అమ్మే దుకాణాలుగా మారాయన్నారు. పాఠశాలల యాజమాన్యం విద్యార్థుల పుస్తకాలను, యూనిఫాం, షూస్, టై,బెల్ట్ తదితర మెటీరియల్‌ను తమ పాఠశాలల్లోనే తీసుకోవాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. వెంటనే జిల్లా, మండల అధికారులు తనిఖీలు నిర్వహించి సదరు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్‌నాయక్, బానోత్ రమేష్‌నాయక్, బబ్లు, నగేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ సిబ్బంది, కారోబార్‌ల సమ్మె ప్రారంభం



మరిపెడ, జూలై6, ప్రభాతవార్త

తెలంగాణ గ్రామపంచాయతీ సిబ్బంది, కారోబర్, బిల్‌కలెక్టర్, మల్టీపర్పస్ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని మండల పంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి అలువాల యాదగిరి అన్నారు. గురువారం మండలంకేంద్రంలోని స్థానిక ఎంపిడివో కార్యాలయ ఆవరణలో నిరవధిక సమ్మెను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 50వేల మంది గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారని వారు అనేక ఏళ్ల నుండి చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం వచ్చాక 51వ జీవోను తెచ్చారని ఆ జీవో ద్వారా మల్టీపర్పస్ వర్కర్స్ సిబ్బందితో కలిసి కారోబార్‌లు కూడా పనిచేయాలని పెట్టిన నిబంధనలను ఉపసంహరించుకోవాలన్నారు. సినియర్ కారోబార్‌లను గుర్తించి వారికి అసిస్టెంట్ కార్యదర్శిగా పోస్టింగ్ ఇవ్వాలన్నారు. సమ్మె జరుగుతున్న సందర్భంగా ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కారోబార్‌ల సిబ్బంది మండల ఉపాధ్యక్షుడు గుగులోతు నరేష్, కోశాధికారి గంగుల మహేష్, నాయకులు వేణుగోపాలచారి, ఆర్.వెంకన్న, నగేష్, యాకయ్య, నర్సయ్య, వెంకన్న, నరేష్, యాకుబ్, మల్లయ్య, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



మహబూబాబాద్, జూలై6, ప్రభాతవార్త

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించి వారిని ఆదుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. గురువారం సమ్మె చేపట్టిన గ్రామపంచాయతీ సిబ్బంది శిభిరానికి వెళ్లి ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులకు తక్కువ వేతనాన్ని చెల్లించి వారితో వెట్టిచాకిరి చేయిస్తున్నారన్నారు. అనేక సందర్భాల్లో వారికి హామీలు ఇచ్చి పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నాడన్నారు. 11వ పిఆర్సి ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని, రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దుచేయాలన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్, గ్రాట్యూటి ఇవ్వాలని, ఆదివారం సెలువు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌లను తక్షణమే పరిష్కరించాలని, లేనియెడల సమ్మెను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న, పంచాయతీ సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్, వాసం దుర్గారావు, శ్రీరాం వీరన్న, గణేష్, విజయ్, సువర్ణ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రసవాలన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరుగాలి



మహబూబాబాద్, జూలై6, ప్రభాతవార్త

ప్రసవాలన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరిగే విధంగా చూడాలని ప్రిన్సిపల్ సెక్రటరి రిజ్వి అన్నారు. జిల్లాలో జరుగుతున్న జాతీయ కార్యక్రమాల గురించి జిల్లా వైద్యాధికారు హరీష్‌రాజ్‌తో సమీక్షించారు. టీకా కార్యక్రమాలు 100శాతం అయ్యే విధంగా చూడాలన్నారు. ఓపి సేవలు పెంచి వర్షాకాలంలో వ్యాధుల గురించి అవగాహన కల్పించాలన్నారు. ప్రతి నెల ఆరోగ్యమంత్రిచే టెలికాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్‌వొ డాక్టర్ అంబరీష, డాక్టర్ ఉమాగౌరి, సుధీర్‌రెడ్డి, మురళీధర్, రాజకుమార్, డిపిఓ రుక్ముద్దీన్, ఐసి డిప్యూటి డెమో కెవి రాజు, అశోక్, శ్రీనివాస్, డిడిఎం రాజ్‌కుమార్, ఉమాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# ప్రజల మన్ననలను పొందాలి



మరిపెడ, జూలై6, ప్రభాతవార్త

ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులు వారికి అందుబాటులో ఉండి సేవ చేసి వారి మన్ననలను పొందాలని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యేను మరిపెడ ఎంపిపి గుగులోతు అరుణారాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారధ రవీందర్‌లు పదవిలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల ఎంపిటిసిలతో కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పనిచేసే వారికి పదవులు అవసరం లేదన్నారు. పదవి లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు రఘురాములు, ఎంపిటిసిలు సత్యనారాయణరెడ్డి, గాదె అశోక్‌రెడ్డి, జక్కి నారాయణ, భాస్కర్, నరేష్, రజిత, చిరంజీవి, సింధు, అమర్‌సింగ్, సిరి తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలి

మరిపెడ, జూలై6, ప్రభాతవార్త



జూన్ 18, 2023 తేదీ వరకు కొత్తగా పట్టాదార్ పాసుపుస్తకాలు పొందిన రైతులు రైతుబంధు పథకానికి ధరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.వీరాసింగ్ రైతులను కోరారు. గురువారం మండలకేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 10వ తేదీ నుండి రైతుభీమా పథకానికి నమోదు ప్రక్రియ ప్రారంభమవుతున్నందున అర్హులైన రైతులు ఆగస్టు 5వ తేదీ లోపు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతులు 18సంవత్సరాలు నిండి 60సంవత్సరాల లోపు ఉన్న వారు పాస్‌ఫోటో, ఆధార్‌జీరాక్స్, పట్టాదారన పాసుపుస్తకం జీరాక్స్‌లతో ఆయా గ్రామాల ఏఈఓలను సంప్రదించాలని తెలిపారు. రైతుబంధుకు ధరఖాస్తు చేసుకొని వారికి రైతుబంధు, రైతుభీమా వర్తించదని తెలిపారు.

# వార్డెన్‌లు స్థానికంగా ఉండాలి

మరిపెడ, జూలై6, ప్రభాతవార్త



వసతిగృహంలో వార్డెన్‌లు స్థానికంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి కృష్ణమూర్తి అన్నారు. గురువారం ఎస్సి బాలికల హాస్టల్, బిసి బాలుర హాస్టల్‌ను ఎస్ఎఫ్ఐ వీరబా బుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భోజనాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. వర్షాకాలం సంభవించినందున విద్యార్థుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం బోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్‌లు స్వరూప, అర్జున్, కుక్ నాను పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

కురవి, జూలై6, ప్రభాతవార్త

గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను పరిష్కరించి వారికి కనీస వేతనంగా రూ.26వేలు ఇవ్వాలని సిపిఐయం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం సమ్మె చేస్తున్న శిభిరానికి వెళ్లి వారికి సంఘీభావం తెలిపారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాలు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలోఆకుల రాజు, మల్లే డి కోటయ్య, పిట్టల వెంకన్న, మల్లయ్య, సుధాకర్, కిషన్ నాయక్, కట్ల కృష్ణయ్య, ఉపేందర్‌చారి, మంజుల, లచ్చయ్య, రామచంద్రు, వెంకటేశ్వర్లు, నాగభూషణ్, వెంకన్న, రమేష్ పాల్గొన్నారు.

# పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి




*తొర్రూరు రూరల్, జూలై 6, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సుమారుగా 46వేల మంది గ్రామపంచాయతీలో పనిచేస్తున్నారని వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని ఐఎఫ్‌టియు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. గురువారం సమస్యల పరిష్కారానికై పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె మొదటిరోజు విజయవంతమైందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం స్పందించి జీవో 60ప్రకారం కార్మికులకు కనీస వేతనాలు అందించాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్ జీవో 51ని సవరించి జనాభా ప్రాతిపదికన కొత్త నియామకాలు జరుపాలన్నారు. సమస్యల సాదనకై చేపట్టిన సమ్మెలో జెఎసి పిలుపుమేరకు కార్మికులు పెద్దసంఖ్యలో విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాడియ బీకు, మండల అధ్యక్షుడు గుండాల సోమనర్సయ్య, అశోక్, ప్రశాంత్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## మున్సిపల్ కమిషనర్‌గా సరస్వతి

*తొర్రూరు,జులై 06, ప్రభాతవార్త*



తొర్రూరు మున్సిపల్ కమిషనర్ గా సరస్వతి గురువారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్యను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.గతంలో ఇన్చార్జి కమిషనర్‌గా పనిచేసిన సింగారపు కుమార్ స్థానంలో రెగ్యులర్ కమిషనర్‌గా సరస్వతిని నియమించారు.సరస్వతి గతంలో హైదరాబాదులో విధులు నిర్వహించి తొర్రూరు మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు తీసుకున్నారు.గత కొన్ని రోజులుగా కమిషనర్ గా విధులు నిర్వహించిన సింగారపు కుమార్ ఎంపీడీవోగా పూర్తి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర భంగా నూతన కమిషనర్ సరస్వతి మాట్లాడుతూ ప్రభుత్వం తనకు కమిషనర్‌గా అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానన్నారు.తొర్రూరు మున్సిపల్ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు సహకరించాలని కోరారు.కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సరస్వతికి మున్సిపల్ అధికారులు,సిబ్బంది,ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు.

## స్వర్ణకారుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

*తొర్రూరు,జులై 06,ప్రభాతవార్త*

స్వర్ణకారుల సంఘం తొర్రూరు మండల నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు.మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్ లో విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికలు మహబూబాబాద్ జిల్లా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో మండల అధ్యక్షులుగా మామిండ్లపల్లి నాగేష్,ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి వెంకన్న లు భారీ మెజార్టీతో గెలుపొందారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ ఎన్నికల్లో గెలిపించినందుకు సంఘ సభ్యులకు కృతజ ్ఞలు తెలిపారు.సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తామని,మండలంలోని స్వర్ణకార సంఘం సభ్యులు సభ్యులకు ఏ ఆపద వచ్చిన అందుబాటులో ఉండి ఆదుకుంటామన్నారు.ప్రభుత్వ నుంచి వచ్చే ప్రతిఫలాలను ప్రతి ఒక్క స్వర్ణకారుల సభ్యులకు అందేలా కృషి చేస్తామన్నారు.అనంతరం ఎన్నికై వారిని జిల్లా కమిటీ ప్రమాణ స్వీకరాం చేయించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మోత్కూరు శంకర్,ప్రధాన కార్యదర్శి కృపాకరచారి,కోశాధికారి తుమ్మనపల్లి నాగేంద్రచారి,జిల్లా,మండల నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## ఇచ్చిన హామీ అమలు..

### -పోడు రైతులకు పట్టాల పంపిణీ

### -ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి

*చిట్యాల, జూలై 6, ప్రభాతవార్త*



సిఎం కేసిఆర్ పోడు రైతులకు ఇచ్చిన హామీని అమలు పరిచి చిత్త శుద్ధిని చాటుకున్నారని ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అన్నారు. మండలంలోని అందుకుతండా గ్రామంలో 80మంది లబ్దిదారులకు పోడు పట్టాలను గురువారం ఆయన పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ భాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. సమావేశంలో తాసీల్దార్ సుమన్, జడ్పీటీసీ గొర్రె సాగర్, ప్రజా ప్రతినిధులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

*ఇనుగుర్తి, జూలై 6, ప్రభాతవార్త*



మండలంలోని చిన్నముప్పారం గ్రామానికి చెందిన రామగిరి శిఖిరం చారీ అనారోగ్యంతో మృతి చెందటంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మురళినాయక్ గురువారం మృతుని భౌతికాయానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళర్పించారు.అనతంరం మృతుని కుటుంబానికి ఆర్దిక సహాయం అందించి కుటుంబాన్ని అన్ని విదాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు శివాజీ,పెద్దతండ గ్రామపార్టీ అధ్యక్షులు వీరన్న, నాయకులు నరసింహా,సురేష్, యాకాంబ్రం,బుచ్చయ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకారుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

*తొర్రూరు,జులై 06,ప్రభాతవార్త*



స్వర్ణకారుల సంఘం తొర్రూరు మండల నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్ లో విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలు మహబూబాబాద్ జిల్లా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో మండల అధ్యక్షులుగా మామిండ్లపల్లి నాగేష్,ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి వెంకన్న లు భారీ మెజార్టీతో గెలుపొందారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ ఎన్నికల్లో గెలిపించినందుకు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తామని,మండలంలోని స్వర్ణకార సంఘం సభ్యులు సభ్యులకు ఏ ఆపద వచ్చిన అందుబాటులో ఉండి ఆదుకుంటామన్నారు. ప్రభుత్వ నుంచి వచ్చే ప్రతిఫలాలను ప్రతి ఒక్క స్వర్ణకారుల సభ్యులకు అందేలా కృషి చేస్తామన్నారు.అనంతరం ఎన్నికైన వారిని జిల్లా కమిటీ ప్రమాణ స్వీకరాం చేయించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మోత్కూరు శంకర్,ప్రధాన కార్యదర్శి కృపాకరచారి, కోశాధికారి తుమ్మనపల్లి నాగేంద్రచారి, జిల్లా,మండల నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## బడుగు,బలహీన వర్గాల అశాకిరణం కొమ్మాల్‌రెడ్డి

*నెల్లికుదురు, జూలై 6, ప్రభాతవార్త*



బడుగు,బలహీన వర్గాల సంక్షేమానికి అనునిత్యం కృషిచేసిన మండల ంలోని పార్వతమ్మ గూడెం గ్రామానికి చెందిన అశా కిరణం ఎదెళ్ళ కొమ్మాల్‌రెడ్డి మా తండ్రి కావడం నాకేంతో గర్వంగా ఉందని డిసిసి ఉపాధ్యక్షులు ఎదెళ్ళ యాదవ రెడ్డి అన్నారు. గురువారం ఆయన స్వగృహం పార్వతమ్మగూడెంలో క్రీ.శే కొమ్మాల్‌రెడ్డి 31వ వర్ధంతి వేడుకను బంధువులు,గ్రామస్తులు,కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపెల్లి ప్రభాకర్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు బైరు అశోక్,నాయిని శ్రీపాల్‌రెడ్డి,దేశబోయిన ముత్యాలు,డొనికెన బిక్షపతి,గోవర్దన్,మట్టా వెంకట్‌రెడ్డి,సమ్మయ్య, పెరుమాండ్ల జగన్,నర్సయ్య,కిషన్, గుగులోతు రమేష్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా గొల్లపెల్లి

*నెల్లికుదురు, జూలై 6, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన గొల్లపెల్లి ప్రభాకర్ గౌడ్‌ను ఏకగ్రీవంగా నియామకం చేసినట్లు టిపిసిసి వర్కింగ్ అధ్యక్షులు ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో పార్టీ మండల అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్‌తోపాటు పలువురితో కలిసి విలేకరుల సమావేశంలో నూతనంగా ఎన్నికైన గొల్లపెల్లి ప్రభాకర్ మాట్లాడుతూ...తాను పార్టీలో క్రీయాశీలంగా ఉంటూ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించిన మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్ అశీస్సులతో పిసిసి ఉపాధ్యక్షులు వేం నరేందర్‌రెడ్డి,డిసిసి అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి,మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లుల సహకారంతో నాకు ఈ పదవి ఇవ్వడం పట్ల అనందంగా ఉన్నామని,నాకు ఈ పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. రాబోవు ఎన్నికల్లో మండలంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడానికి ఆహోర్నిషలు పనిచేస్తూ పార్టీని బలోపేతం చేయడానికి కృషిచేస్తామన్నారు.అనంతరం పార్టీ నాయకులు ప్రభాకర్‌ను శాలువాలతో సన్మానించగా,అంతకు ముందు పార్టీ నాయకులు బాణాసంచా కాల్చి,మీఠాయిలు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు నెల్లికుదురు గ్రామశాఖ అధ్యక్షులు రత్నపురం యాకన్న, కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు సలుగు పూర్ణచందర్, ఓబిసి సెల్ మండల అధ్యక్షులు వరిపెల్లి పూర్ణచందర్, ఎచ్ మల్లేష్,గడ్డం అరుణ్‌కుమార్,కిషన్ నాయక్,పయ్యావుల బిక్షం,నర్సయ్య,ఆకుల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# హక్కు పత్రాల జారీలో అన్యాయం జరిగింది

**రెండు గ్రామాల గిరిజన పోడు రైతుల ఆందోళన**
**మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా**
**పరిశీలిస్తామని హామీ ఇచ్చిన తహసిల్దార్**

**గూడూరు, జూలై 6, ప్రభాతవార్త**

మొన్నటి వరకు పోడు రైతులకు హక్కు పత్రాలు ఇంకెప్పుడిస్తారనే ఆందోళన...తీరా ఇచ్చాక అందులో అవకతవకలు చోటు చేసుకున్నాయన్న మరో ఆరోపణ...హకు ్క పత్రాలు పొందిన రైతులు ఒకవైపు రైతుబంధు, రైతుబీమా కొరకు ధరఖాస్తులు చేసుకునే హడావిడిలో ఆనందంలో ఉండగా మరోవైపు తాము సాగు చేసుకుంటున్న మేర భూములకు పూర్తిస్థాయిలో హకు ్క పత్రాలు రాలేదని, సర్వే సమయంలో చోటు చేసుకున్న నిర్లక్ష్యం కారణంగానే తాము నష్టపోయే పరిస్థితి నెలకొని ఉందని పలువురు గిరిజన రైతులు లబోదిబోమంటున్నారు. ఈ క్రమంలో మండలంలోని గుండెంగ, తేజావత్‌రాంసింగ్‌తండా పంచాయతిల పరిధిలోని తండాల కు చెందిన గిరిజన పోడు రైతులు పలువురు అక్కడి ఎంపిటిసి, సర్పంచ్‌లతో కలిసి గురువారం మండల పరిషత్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. కార్యాలయ భవన ప్రధాన ద్వారం వద్ద బైఠాయించి ధర్న నిర్వహించారు. తమకు న్యాయం చేయాలంటూ డిమాండ్ చేసారు. తహసిల్దార్, ఎంపిడిఓల వ్యతిరేక నినాదాలు చేసారు. చాలా సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న తమ పోడు భూమలుకు హక్కుపత్రాలు రాకపోవడంతో మళ్లీ అటవీశాఖ వారు ఆ భూముల్లో తమను సాగు చేసుకోనివ్వరని, తమకు ఆత్మహత్యే శరణ్యమంటూ పురుగులమందు డబ్బాలను ప్రదర్శించారు. ఎకరాల్లో సాగు చేసుకుంటున్న వారికి గుంటల్లో మాత్రమే హక్కు ప త్రాలు వచ్చాయని, దీనిపై రీ సర్వే చేయాలని అధికారుల చుట్టు తిరుగుతుంటే దాటవేసే ధోరణిలో సమాధానాలు చెపుతూ తప్పించుకుంటున్నారని ఆరోపించారు. అధికారులు వచ్చి తమకు స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేసారు. రెండు గ్రామపంచాయతీల పరిధిలో 50 మంది గిరిజన పోడు రైతులకు పైగా వారు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పూర్తి స్థాయిలో హక్కు పత్రాలు రాలేదని ఆరోపించారు. ఎంపిడిఓ రోజారాణి ఆరోజు సెలవులో ఉన్నట్లు తెలుస్తుండగా తహసిల్దార్ అశోక్‌కుమార్ మండల పరిషత్ కార్యాలయానికి చేరుకొని ఆందోళన చేస్తున్న గిరిజన రైతులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడారు. గ్రామస్థాయిలో పోడు భూములను పూర్తి స్థాయిలో సర్వే చేసి ఎఫ్‌ఆర్సీ కమిటీలు గ్రామసభల ద్వారా తీర్మానం చేసి సిఫారసు చేసిన ప్రకారమే తాము కూడా ప్రభుత్వానికి నివేదికలు ఇవ్వడం జరిగిందని, అదే రీతిలో హక్కు పత్రాలు జారీ అయ్యాయని తెలిపారు. ఇందులో క్షేత్రస్థాయి సర్వేలో ఎవరి తప్పిదం లేదని అన్నారు. రైతులు ఈ సందర్భంగా ఒక మెమోరాండం అందజేయగా అందులో పేర్కొన్న పేర్ల ప్రకారం క్షుణ్ణంగా మరోమారు రికార్డులు పరిశీలించి హక్కుపత్రాల జారీలో ఏమైనా పొరపాట్లు దొర్లి ఉన్నట్లు గుర్తిస్తే వాటిని మరో మారు ప్రభుత్వానికి నివేదించి తప్పకుండా సరి చేస్తామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తహసిల్దార్ స్పష్టం చేసారు. తహసిల్దార్ హామీతో రైతులు తమ ఆందోళన విరమించారు. ధర్నా కార్యక్రమంలో గుండెంగ ఎంపిటిసి కిషన్, రాంసింగ్‌తండా గ్రామ సర్పంచ్ మంగీలాల్, మద్యా తదితరులు పాల్గొన్నారు.



## పేలుళ్లతో ఎగిరిపడ్డ రాళ్లు

**కేసముద్రం, జూలై 6, ప్రభాతవార్త**



మండలంలోని నర్సింహులగూడెం గ్రామ పరిధిలనిన ఓ గ్రానైట్‌క్వారీలో జరిగిన పేలుళ్లకు రాళ్లు ఎగిరిపడి గ్రామంలోకి వచ్చి పడ్డాయని గ్రామస్తులు ఆరోపించారు. బండరాళ్లను తీసేందుకు నిర్వహించిన పేలుళ్ల కారణంగా రాళ్లు లేచి వచ్చి పడడంతో భయభ్రాంతులకు గురయ్యామని, తరచుగా క్వారీలో బ్లాస్టింగ్ చేస్తుండడంతో సమీపంలో ఉన్న తమ ఇళ్లకు పగుళ్లు వస్తున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేసారు. ఈమేరకు గురువారం గ్రానైట్ క్వారీ పేలుళ్లపై నిరసన వ్యక్తం చేసారు. క్వారీ వద్దకు చేరుకొని పనులను అడ్డుకునే ప్రయత్నం చేసి అక్కడున్నవారితో వాగ్వివాదానికి దిగారు. ఈసమాచారం అందుకున్న పోలీసులు క్వారీ వద్దకు వెళ్లి గ్రామస్తులతో మాట్లాడి శాంతపరిచారు.

## బాబు జగ్జీవన్‌రాం వర్థంతి

**కేసము ద్రం, జూలై 6, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ యువజ నసంఘం మండలశాఖ ఆధ్వర్యంలో గురు వారం కేసముద్రం లో బాబు జగ్జీవన్‌రాం 37వ వర్థంతి వేడుక నిర్వహించారు. ఈమేరకు అంబేడ్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మందుల కృష్ణమూర్తి, పొలెపాక నాగరాజు, బెల్లంపల్లి శ్రీనివాస్, నాగెల్లి శ్రీను, ప్రేమ్‌కుమార్, మిట్టగడుపుల యాకయ్య, సోమవారం శ్రీరాములు, గద్దల యాకస్వామి, రమేష్, ఎలేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలి



**కేసముద్రం, జూలై 6, ప్రభాతవార్త**

ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతానికి కృషి చేయాలని పిడిఎస్‌యు కాకతీయ యూనివర్సిటీ కార్యదర్శి కామగోని శ్రావణ్ కోరారు. ఈమేరకు గురువారం కేసముద్రంలో ఎమ్మార్సీ కోఆర్డినేటర్‌కు వినతిపత్రం అందజేసారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో కనీస మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, కొన్ని పాఠశాలల్లో టాయిలెట్స్ కూడా లేని పరిస్థితి ఉందని అన్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో ఎంపికైన పాఠశాలల్లో అభివృద్ధి పనులు అసంపూర్తిగా ఉనా ్నయని ఆరోపించారు. పాఠశాలల ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా పనులు పూర్తి చేయకపోవడం విచారకరమన్నారు. పలు పాఠశాలల్లో ఇప్పటి వరకు కూడా పాఠ్యపుస్తకాలు, యూనిఫారమ్ అందజేయలేదన్నారు. అధిక ధరలకు పాఠ్య పుస్తకాలు అమ్ముతు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో శ్రీను, ప్రవీణ్, వంశీ పాల్గొన్నారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## గురుకులం బాలికలకు హోమియో మందులు



**గూడూరు, జూలై 6, ప్రభాతవార్త**

మండలంలోని మర్రిమిట్ట శివారులో నిర్వహిస్తున్న జ్యోతిరావుపూలే బిసి బాలికల గురుకులం విద్యార్థులకు హోమియో మందుల కిట్స్ పంపిణి చేసారు. ఈమేరకు స్థానిక ప్రభుత్వ హోమియో డిస్పెన్సరీ వైద్యాధికారిణి రజిత తన సిబ్బందితో కలిసి గురుకులాన్ని సందర్శించి బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా హోమియో డిస్పెన్సరీ నుండి గురుకులానికి చెందిన 150 మంది బాలికలకు హోమియో మందుల కిట్స్ పంపిణి చేసారు. ఆరోగ్య సమస్యలు తలెత్తినపుడు మందులు ఎలా వాడాలన్నది వివరించారు. ఆయుష్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

## దళారుల చేతుల్లో మోసపోవద్దు

**గూడూరు, జూలై 6, ప్రభాతవార్త**

పోడు భూములకు హక్కు పత్రాల జారీకి మండలంలో కొత్తగా ధరఖాస్తులు ఎవరి వద్ద నుండి తీసుకోవడం లేదని, దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని గూడూరు తహసిల్దార్ అశోక్‌కుమార్ తెలిపారు. అటవీ హక్కుల చట్టం కింద రాష్ట్ర వా ్యప్తంగా పోడు భూములకు హక్కుపత్రాల కొరకు ధరఖాస్తులు తీసుకునే ప్రక్రియ ముగిసిపోయి హక్కు పత్రాలు కూడా జారీ చేయడం జరుగుతున్నదని, ప్రస్తుతం ఎలాంటి కొత్త ధరఖాస్తులు తీసుకోవడం లేదని, ఎవరైనా ధరఖాస్తులు పెట్టిస్తామని ఆశ చూపి డబ్బులు వసూలు చేసే ప్రయత్నం చేస్తే వెంటనే తమ ధృష్టికి తీసుకురావాలని తహసిల్దార్ కోరారు. ఎవరు ఎలాంటి ప్రలోభాలకు గురి చేసినా మోసపోవద్దని, రైతులు గమనించి అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

## పాఠశాల బాలికలకు టై బెల్టుల పంపిణి

**గూడూరు, జూలై 6, ప్రభాతవార్త**

గూడూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నతపాఠశాల విద్యార్థులకు స్థానిక దివంగత టిఆర్ఎస్ నాయకుడు కప్పల అయిలయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు టైలు, బెల్టులు, ఐడి కార్డులు పంపిణి చేసారు. ఈమేరకు ఆ పాఠశాల ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయిలయ్య భార్య సుశీల చేతుల మీదుగా విద్యార్థులకు వాటిని అందజేసారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎ.స్వరూప, సిఆర్‌పి కుందూరు శోభన్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఘనంగా గోవిందరాజస్వామి దేవస్థాన పాలకమండలి ప్రమాణ స్వీకారం

**- పాల్గొన్న ఎమ్మెల్యే నరేందర్, కార్పొరేటర్లు**

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

గ్రేటర్ వరంగల్ మహానగరం 27వ డివిజన్‌లోని చరిత్రకు నియలమైన గోవిందాద్రి కొండపై స్వయంభుగా వెలసిన శ్రీదేవి భూదేవి నీలాదేవి సతీసమేతుడైన శ్రీ గోవిందరాజస్వామి దేవస్థానం యందు నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్‌కుమార్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతాకుల సునిల్, దేవదాయ ధర్మశాఖ వరంగల్ డిప్యూటి కమీషనర్ టి.శ్రీకాంతరావు, అసిస్టెంట్ కమీషనర్ రామల



సునీత, శ్రీగోవిందరాజస్వామి దేవాలయ ఎగ్జిగ్యూటీవ్ ఆఫీసర్‌పై రత్నాకర్‌రెడ్డి ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ జి.సంజీవరెడ్డి విచ్చేసి నూతన పాలక మండలి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేసిన వారిలో గోవిందరాజస్వామి పాలకమండలి చైర్మన్ సోమరాతి సత్యరాయాణతో పాటు పాలకమండలి సభ్యులు చకిలం ఉపేందర్, అడ్వకేట్ బిర్జా గోపాల్‌లాహోటి, చింతాకుల రాజకృష్ణ, కుమారి పట్టాభి రాజరాజేశ్వరి, శ్రీగోవిందరాజస్వామి దేవస్థాన ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాసస్వామి, ఎక్స్ అఫిషియల్ సభ్యులు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా పాలక మండలి సభ్యులు మాట్లాడుతూ శ్రీగోవిందరాజస్వామి ఆలయ అభివృద్ధికై ప్రత్యేక చొరవ తీసుకుని కృషి చేస్తున్న వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, గందె కల్పన నవీన్,పల్లం పద్మ రవి, బాలన సురేష్, మాజీ కార్పొరేటర్లు మాజీ మార్కెట్ చైర్మన్ టి.రమేష్‌బాబు, ఆలయ అర్చకులు బిఆర్ఎస్ నాయకులు గోరంట్ల మనోహర్, దుబ్బా శ్రీనివాస్, ఎలకంటి సతీష్‌కుమార్, ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## పాక భాస్కర్ జన్మదిన వేడుకలకు హాజరైన బొల్లు దేవేందర్

**తాడ్వాయి, ప్రభాతవార్త :**


తాడ్వాయి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాక భాస్కర్ కుమారుడి పుట్టిన రోజు వేడుకలకు కాంగ్రెస్ పార్టీ తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్‌ముదిరాజ్ హాజరై ఆశీర్వందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు అరెం లచ్చుపటేల్, సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య, స్థానిక సర్పంచ్ ఇర్ప సునీల్‌దొర, సింగిల్‌విండో డైరెక్టర్ రంగరబోయిన జగన్, తాడ్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్, మండల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# వైద్యరత్న డాక్టర్ రాజ్‌కుమార్‌కు ఘనసన్మానం

**గార్ల, జులై6 ప్రభాతవార్త:**

అన్ని వర్గాల నిరుపేదల అందుబాటులో ఉంటు ప్రజాశ్రేయస్సుకు పాటుపడమే కాక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యవృత్తిలో ఉత్తమ వైద్యసేవలందించడమే కాక అన్నివర్గాల నిరుపేదలకు అందుబాటులో ఉంటు ప్రజాశ్రేయస్సుకు పాటుపడుతున్న ప్రభుత్వ సివిల్ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ధరావత్ రాజ్‌కుమార్ జాదవ్‌కు రాష్ట్రప్రభుత్వం వైద్యరత్న అవార్డుకు ఎంపికచేసి అందుకున్న సందర్భంగా గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మాజిఎంపిపి, ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, పలువురు ప్రముఖులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈసందర్బంగా ఎంపిటిసి వెంకట్‌లాల్ మాట్లాడుతు వృత్తిరిత్య ప్రజాసేవలు సమాజంలో గుర్తుండిపోతాయని భవిష్యత్‌లో వృత్తిరిత్య మరింత సేవలందించి మరెన్నో



ఉత్తమఅవార్డులు అందుకోవాలని కోరారు. ఈకార్య క్రమంలో మానవహక్కుల సంస్థ జిల్లాకార్యదర్శి వేషమల్ల రాజశేఖర్, కామేపల్లి వాసులు సుశీలబాయ్, ఎల్‌హెచ్‌పిఎస్ మండల అద్యక్షులు గంగావత్ అశోక్, కార్యదర్శి ధరావత్ కిషన్‌నాయక్, అంబేద్కర్ యువజన నాయకులు బొడ్డు నరసింహారావు, మోహన్, మూడు రాములు, భూక్య రాజు, తదితరులున్నారు.

# ఈ రోడ్డు ఆక్రమణదారులను తొలంగించేదెవరు?

**-అద్దె దుకాణదారు ముందు దౌర్జన్యం!**

**-పోలీస్-మున్సిపాలిటీ జాన్ తానై!**

**(పరకాల-ప్రభాతవార్త)**

పరకాల బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ అది.ఎప్పుడో ఇక్కడ జంక్షన్ నిర్మాణం కావాల్సి ఉంది.ఇరువర్గాలపై ఉన్న మక్కువతో,ఓటు బ్యాంకు ఆశతో జంక్షన్‌కు మోక్షం కలగడం లేదని పలువురు వాహనదారులు,ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అసలే చౌరస్తా సెంటర్ ఇరుకు రహదారులతో కూడుకొని ఉంటుంది.నడిరోడ్డు పైనే తోపుడు బండ్లు పెట్టి దర్జాగా ఆక్రమంచేశారు.ఆ రహదారి ఉన్న భవనాల్లో లక్షలాది రూపాయలు అద్దె చెల్లించి దుకాణాలు ఏర్పాటు చేసుకున్న వారు తోపుడు బండ్లతో నష్టాలకు గురి అవుతున్నారు.అలా దుకాణాలకు వచ్చే కస్టమర్లకు తమ వాహనాలు నిలపడానికి స్థలం లేకుండా అవుతోంది.దాంతో వారు రోడ్డు పక్కన వాహనాలు నిలపడంతో పోలీసులు ఫోటోలు తీసి జరిమానా పంపుతున్నారు.ఇదంతా తోపుడు బండ్ల వల్లనే జరుగుతోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పందు ఒకచోట ఉంటే మందు ఒకచోట రాసినట్లు ఉందని ఎద్దేవా చేస్తున్నారు.ఇదంతా తోపుడు బండ్ల వల్లనే జరుగుతోందని పలువురు చెబుతున్నారు.

**అంతరాయం కలుగుతున్న పట్టింపు లేని అధికారులు..**

అనునిత్యం వాహనాలు రద్దీతో ఉండే బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్‌లో ట్రాఫిక్ అంతరాయం మాములే.ఆ సెంటర్‌లో ట్రాఫిక్ పోలీస్ ఉండరు.దీనితో సెంటర్ నుంచి అంబాల, హుజురాబాద్, హన్మకొండ ప్రధాన రహదారులు ఉన్నాయి.ఆ రూట్లలో ఇరుపక్కల తోపుడుబండ్లు సగం రోడ్డును ఆక్రమిస్తాయి.వాటి వెనుక ఉన్న



దుకాణదారులు తమ ముందు నుంచి బండ్లు తొలగించాలని చెబితే వారిని కడిగిపారేయడం వారి ఆనవాయితీ.ట్రాఫీక్‌కు అంతరాయం లేకుండా చూడాల్సిన పోలీసులు గానీ,పురపాలకులు గాని తోపుడుబండ్ల విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అంతర్యం ఏమిటని వారి నిజాయితీని శంకిస్తున్నారు.ఈ విషయంలో ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకుని ఇటు ట్రాఫిక్, అటు దుకాణదారులకు ఆటంకాన్ని తొలగించాలని పలువురు కోరుతున్నారు.

## జగ్జీవన్‌రాం ఆశయ సాధనకు పాటుపడాలి

**బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు డా.మడికొండ శ్రీను**



**పరకాల, జులై 6, ప్రభాతవార్త**

స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉపప్రధాని డాక్టర్‌బాబూ జగ్జీవనరాం ఆశయస సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డా.మడికొండ శ్రీను అన్నారు. బాబూ జగ్జీవన్‌రాం వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక అమరధామం ఆవరణంలో జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేయడంతో పాటు దళిత బహుజన సంక్షేమానికి అవిశ్రాంతంగా కృషి చేశారన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మీరణీయమని కొనియాడారు. పాలనాదక్ష్యత కలిగిన జగ్జీవన్‌రాం తొలి ఉప ప్రధానిగా కాక కేంద్రంలో ఎన్నో పదవులు పొంది రాణించారన్నారు. వలసవాదం సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడని అంటరానితనం, కుల వివక్ష, మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఒంటేరు రాజమౌళి, పంచగిరి శ్రీనివాస్, మార్క రఘుపతి, నల్లెల్ల అనిల్, బొచ్చు బిక్షపతి, బండి వెంకటేష్, పసుల రఘుపతి, నల్లె అనిల్, బొచ్చు బిక్షపతి, బండి వెంకటేష్, పసుల తిరుపతి, దేవు శ్రీనివాస్, బొచ్చు శేఖర్, బొచ్చు రమేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఈటెల రాజేందర్‌కు ఘనస్వాగతం



**జనగామ, జూలై 6 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకేంద్రంలో బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ నిర్వహణ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌కు జనగామ బీజేపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. గురువారం హైదరాబాద్‌నుంచి వరంగల్‌కు వెళ్లుతున్న ఈటెల రాజేందర్‌కు జనగామ ప్రధాన కూడలిలో స్వాగతం పలికారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉడుగుల రమేష్, బేజాడి బీరప్ప, మహంకాళి హరిశ్చంద్రగుప్తా, సొడరమేష్, బక్కనాగరాజు, కొంతం శ్రీనివాస్, శివరాజ్‌యాదవ్, ప్రేమలతారెడ్డి, నీరజ, దేవర ఎల్లయ్య, జగదీష్, గుజ్జుల నారాయణ, మహిపాల్, పలు మండలాల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డులో అభివృద్ధి పనులకు తీర్మానం

**స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 6 ప్రభాతవార్త :**

డివిజన్‌కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు అధ్యక్షతన మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం జరిగింది. గురువారం జరిగిన ఈ సమావేశంలో మార్కెట్ యార్డు ఆవరణలో మంజూరు కాబడిన రైతు విశ్రాంతి భవనం నిర్మాణం, మెయిన్‌రోడ్డు వెంట కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు సంబంధిత ఇంజనీర్లచే ఎస్టిమేషన్ తయారుచేసి డైరెక్టర్ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌కు పంపించుటకొరకు తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర శర్మ, వైస్‌చైర్మన్ చల్లా చందర్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు బత్తుల రాజన్‌బాబు, చల్లారపు శ్యాంసుందర్, పెంతల రాజకుమార్, తాటికాయల వరుణ్, రంగు హరీష్, చిగురు సరిత, పాల్గొన్నారు.